


# విజయభాను

విశాఖపట్నం, గురువారం 15-06-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 227 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## జగనన్న విద్యా కానుక కిట్స్ పంపిణీ
# సకాలంలో పూర్తి చేయాలి

- భవనాల నిర్మాణం పనులు సకాలంలో పూర్తి చెయ్యాలి
- వీడియో కాన్ఫరెన్సులో పేర్కొన్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి

విశాఖపట్నం, జూన్ 14: వివిధ ప్రభుత్వ సేవలకు సంబంధించి ప్రజల సమస్యలను నిర్దిష్ట సమయంలోగా నాణ్యతతో పరిష్కరించడమే "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం లక్ష్యం అని రాష్ట్ర ముఖ్యమంత్రి






వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకు

తరువాయి 2లో..

## జమ్మూలో వణుకు.. ఒకేరోజు 4 సార్లు కంపించిన భూమి

జమ్మూ: ఉత్తర భారత్‌లో ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న భూకంపాలుకలవర పెడుతున్నాయి. దేశ రాజధానితో దిల్లీతో పాటు పంజాబ్, హరియాణా, హిమాచల్ ప్రదేశ్ తదితర ఉత్తరాది రాష్ట్రాల్లో మంగళవారం భూమి కంపించిన మరుసటి రోజే (బుధవారం) జమ్మూలోని డోడా, కిశ్త్వాడ్ జిల్లాల్లో నాలుగుసార్లు భూ ప్రకంపనలు సంభవించాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు విద్యా సంస్థలను మూసివేశారు. ఇప్పటివరకు ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం నమోదు కాలేదని అధికారులు పేర్కొన్నారు. జమ్మూలోని కిశ్త్వాడ్‌లో బుధవారం ఉదయం 8.29 గంటల సమయంలో భూమి కంపించింది.

రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 3.3గా నమోదైంది. నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ ప్రకారం.. ఐదు కి.మీ లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు.

## అసెంబ్లీలో అడుగుపెట్టడం
# ఖాయం

- కత్తిపూడిలో పవన్ వారాహి విజయ యాత్ర సభ
- వారాహి విజయ యాత్ర సభకు పోటెత్తిన జనం
- రాజకీయాల్లోకి రావడానికి నాకు చేగువేరా స్ఫూర్తి



కత్తిపూడి, (విజయభాను న్యూస్) : ఈసారి అసెంబ్లీలో అడుగు పెట్టకుండా తనను ఎవరు అడ్డుకుంటారో చూస్తానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ హెచ్చరించారు. వారాహి విజయ యాత్రలో భాగంగా కాకినాడ జిల్లా కత్తిపూడిలో నిర్వహించిన బహిరంగ సభలో పవన్ పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీలోకి అడుగుపెట్ట కూడదని తనపై కక్షగట్టి పోటీ చేసిన గాజువాక, భీమవరంలో ఓడించారని గుర్తు చేశారు. తాను అసెంబ్లీలో అడుగుపెట్టకుండా దమ్ముంటే అడ్డుకోవాలని సీఎం జగన్‌కు సవాలు విసిరారు. అమరావతే రాజధానిగా ఉంటుందని స్పష్టం చేశారు. గాజువాకలో తనను గెలిపించి ఉంటే కనీసం రుషికొండనైనా కాపాడేవాడినని చెప్పారు. ఎన్నికల్లో మద్యపాన నిషేధమని చెప్పిన వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత

తరువాయి 6లో..

## నీట్ టాపర్ సిక్కోలు తెలుగుతేజం వరుణ్



సిక్కోలు తెలుగు తేజం చిరంజీవి బోర వరుణ్ చక్రవర్తి దేశంలో ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్షలలో 720/720 స్కోర్ సాధించి దేశంలోనే ప్రథమ స్థానం సాధించుట గర్వకారణం.

వార్త 8లో...

## ఏపీ ఈఏపీసెట్ ఫలితాల విడుదల..



అమరావతి/అనంతపురం, (విజయభాను న్యూస్) : రాష్ట్రంలోని ఇంజినీరింగ్, వ్యవసాయ, ఫార్మా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీఈఏపీ సెట్-2023 ఫలితాలను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేశారు.

వార్త 2లో...

## దోచుకున్నదంతా వెనక్కి రప్పించే బాధ్యత తెదేపాది



కుప్పం, (విజయభాను న్యూస్) : మూడు రోజుల పర్యటనలో భాగంగా తెదేపా అధినేత చంద్రబాబు చిత్తూరు జిల్లా కుప్పంలో పర్యటించారు. వైకాపా నాయకులు ఇష్టారీతిన కుప్పంలో గ్రానైట్‌ను దోచుకుంటున్నారని విమర్శించారు. దోచుకున్నదంతా

తరువాయి 2లో..




## పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు
# టీటీడీ నిధులు

రాష్ట్రాలు వేరైనా తెలుగు వారంతా కలిసి ఉండి శ్రీవారి ఆశీస్సులు పొందాలి

సిరిసిల్ల,ఎల్లారెడ్డి పేట పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు భూమి పూజ చేసిన టీటీడీ చైర్మన్, మంత్రి కేటీఆర్



వార్త 7లో...

## ప్రజా శ్రేయస్సే సీఎం జగన్ లక్ష్యం

- ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి
- పార్టీ అనుబంధ విభాగాల సమావేశంలో ఎంపి విజయసాయిరెడ్డి



వార్త 4లో...

# వైసిపి పాలనలో విశాఖ అభివృద్ధి శూన్యం

- టిడ్కో ఇల్లు పేదలకు ఎందుకు కేటాయించడం లేదు
- విశాఖ మహానగరం నానాటికి దిగజారిపోతుంది
- టిడిపి విశాఖ పార్లమెంటరీ ఇంచార్జ్ ఎం శ్రీభరత్



విశాఖపట్నం(విజయభాను న్యూస్): వైసిపి పాలనలో విశాఖ అభివృద్ధి శూన్యం అని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజ కవర్గం ఇంచార్జ్ ఎం శ్రీభరత్ అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీభరత్ మాట్లాడుతు విశాఖ పార్లమెంటు పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో పర్యటిస్తామని తెలియ జేశారు. విశాఖలో వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమై జీవన పరిస్థితులు దారుణంగా వున్నాయి అని అన్నారు. డ్రైనేజీ గోడలు కూలిపోయి ఏళ్లు గడుస్తున్న నిర్మాణాలు లేవు కాలుష్యం ఒక ప్రధాన సమస్యగా ఉందని దోమల బెడదకూడా విపరీతంగా వుంది అని అన్నారు. పేదలకు మేలు చేయాలనుకుంటే టిడ్కో ఇళ్లు ఇప్పటికీ ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ్నించారు. అమరావతిలో తొందరగా పేదలకు ఇళ్లు ఇవ్వాలన్న ఆతృతా దేనికి, ఎయిడ్ స్కూల్స్ రద్దుతో సెయింట్ ఆంథోనీ సెయింట్ పీటర్ స్కూల్స్ మూత పడ్డాయి చాల బాధాకరమైన విషయం అని అన్నారు. ఇచ్చిన పథకాలతో సంతోషంగా వున్నామని ఏ ఒక్కరూ చెప్పడంలేదు అని అన్నారు. ప్రతి వార్డు లో పథకాలు ఆగిపోయాయన్న అంశాలే మా దృష్టికి వచ్చాయి అని చెప్పారు. హైదరాబాదుతో పోటీ పడాల్సిన నగరం నానాటికీ దిగజారిపోతోందని శ్రీభరత్ ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభ మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గండి బాబ్జి మాట్లాడుతూ ఆరు వారాల పాటు మీకోసం మీభరత్ కార్యక్రమం నిర్వహించామన్నారు. అన్నారు. ప్రజల కష్టాలు సమస్యలు స్వయంగా తెలుసు కున్నాము అని అన్నారు. పోర్టు ప్రదేశంలో బల్క్ కార్గో బహిరంగంగా విడిచి పెడుతున్నారని అన్నారు. దీని వల్ల కాలుష్య సమస్య తీవ్రంగా వుంది దానికి ప్రత్యామ్నాయం చూపాలి అని చెప్పారు పాతనగరంలో డ్రైనేజీ సమస్య వుంది. తాగునీటి పైప్ లైన్లు దెబ్బతినడంతో చాలా ప్రాంతాలలో కలుషిత నీటి సమస్య ఉందన్నారు.

33 వార్డు వెంకటేశ్వర మెట్టలో భూములపై దేవాదాయ శాఖ విభాగం వేధిపులు ఎక్కువగా వున్నాయని అన్నారు. జగదాంబ, పూర్ణ మార్కెట్ కుడళ్లలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి లు కావాలి అని చెప్పారు. పాతనగరం వాసులకు సబ్బవరం పైడివాడ అగ్రహారం గ్రామాలలో గృహాలు ఎందుకు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఆరిలోవ ప్రాంత అభివృద్ధికి కృషి

## - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



ఆరిలోవ (విజయభాను న్యూస్) : ఆరిలోవ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె రెండవ జోన్ 11వ వార్డు పరిధిలోని ఆరిలోవ, బాలాజీ నగర్, శ్రీకాంత్ నగర్, పెదగదిలి జంక్షన్ తదితర ప్రాంతాలలో జివిఎంసి కమిషనర్ సిఎం సాయి కాంత్ వర్మతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని సమస్యలను మేయర్ కమిషనర్ తో చర్చించారు.

ముఖ్యంగా ఆరిలోవ కళ్యాణ మండపం పునరుద్దరణ పనులు వేగవంతం చేయాలని, ఆరిలోవ జంక్షన్ అభివృద్ధి చేయాలని, ఆరిలోవ ప్రధాన రోడ్డుపై ఉన్న దుకాణాలను తొలగించి వాటిని ఒక క్రమ పద్ధతిలో నిర్మించి తిరిగి వారికే ఇవ్వాలని, కేర్ హాస్పిటల్ రోడ్డు వెడల్పు చేయాలని, పలుచోట్ల బీటీ రోడ్డు నిర్మించవలసి ఉందని మేయర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ పనులు అంచలంచలుగా అభివృద్ధి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత, డిడిహెచ్ దామోదరావు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఏఎంఓహెచ్ డాక్టర్ కిషోర్, సహాయక ఇంజినీర్ అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో నిండు ప్రాణాలను కాపాడవచ్చు

### రక్తదానానికి స్వచ్ఛందంగా ముందుకురావాలి

### ఎటువంటి అపోహలకు, భయాలకు గురికావద్దు..

### రక్తదానంతో ఆరోగ్యం మరింత పదిలం

### ప్రపంచ రక్తదాతల దినోత్సవంలో పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్



శ్రీకాకుళం, (విజయభాను న్యూస్) : రక్తదానం వలన కొందరు నిండు ప్రాణాలను కాపాడటంతో పాటు రక్తదానం చేసే వారి ఆరోగ్యం కూడా మరింత మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ పేర్కొన్నారు. రక్తదానం చేయడం వలన అనారోగ్య సమస్యలు వస్తాయనే అపోహలు, భయాలకు గురికావద్దని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతులు, ఉత్సాహవంతులైన యువత రక్తదానానికి స్వచ్ఛంధంగా ముందుకురావాలని కలెక్టర్ కోరారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం కార్యక్రమం స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో గల యువ శిక్షణ కేంద్రంలో బుధవారం వారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ముఖ్య అతిధిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నేడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. డివిజనల్ స్థాయిలో రక్తదాన శిబిరాలను ఏర్పాటుచేసి రక్తదాన కార్యక్రమాలను చేపట్టేందుకు జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. అందులో భాగంగా నేడు శ్రీకాకుళం డివిజను పరిధిలో నిర్వహించుకోవడం జరిగిందని, 16న టెక్కలి జిల్లా ఆసుపత్రిలోనూ, 17న పలాస సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ రక్తదాన శిబిరాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లా కేంద్రంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి దాదాపు 180 మంది యువత ముందుకువచ్చి రక్తదానం చేయడం నిజంగా గర్వకారణమన్నారు. వీరి స్ఫూర్తితో తాను కూడా రక్తదానం చేసానని, గతంలో ఒకసారి మరలా ఇపుడు రెండవ సారి రక్తదానం చేసినట్లు కలెక్టర్ వివరించారు. రక్తదానం చేయడంలో జిల్లా యువతలో ఇప్పటికే చైతన్యం వచ్చిందని, ఇదేస్ఫూర్తితో ఆరోగ్యవంతులైన వారందరూ స్వచ్ఛందంగా ముందుకువచ్చి రక్తదానం చేయాలని కోరారు. రక్తదానం చేయడం వలన ఆరోగ్యం దెబ్బతింటుందనే అపోహలు, భయాందోళనలు మానాలని, ఆరోగ్య సమస్యలు లేనివారందరూ ప్రతి ఆరు మాసాలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని సూచించారు. ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని చేపడుతున్న రెడ్ క్రాస్ సంస్థను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ పి.జగన్మోహన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి. మీనాక్షి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎన్. అనురాధ, అర్బన్ మెడికల్ ఆఫీసర్ డా.జంపు కృష్ణమోహన్, న్యూ సెంట్రల్ స్కూల్ డైరక్టర్ పోలు మహంతి శ్రీకాంత్, వివిధ కళాశాలల నుండి విద్యార్థిని, విద్యార్థులు, స్వచంద సంఘాల సభ్యులు రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ బసకేంద్రంలో హాజీలకు మెరుగైన వసతులు

## డిప్యూటి సిఎం అంజాద్ బాషా



అమరావతి (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ స్టేట్ హజ్ కమిటి ఆధ్వర్యంలో హాజిల బసకేంద్రం హజ్ హౌసు అన్ని మెరుగైన వసతులే కల్పించామని డిప్యూటి సిఎం అంజాద్ బాషా పెర్కొన్నారు. బుధవారం అయన ఆంధ్రప్రదేశ్ స్టేట్ హజ్ కమిటి చైర్మన్ బద్వేలు షెక్ గౌసల్ అజాం తో కలిసి బసకేంద్రంలో నంబూరు సిరాజుల్ ఉలూం మదరసాలో వసతులపై సమిక్ష జరిపారు . హాజీలకు వంట తయారీ కేంద్రానికి వెళ్ళి వండుతున్న తీరు పరిశిలించారు . వంట సెక్షను బాద్యులకు కొన్ని సూచలను చేశారు . పదార్ధాల తయారీలో నాణ్యత ప్రమాణాల ఖచ్చితంగా పాటించాలన్నారు . పరిశుభ్రత విషయంలొ రాజీపడొద్దని హెచ్చరించారు . ప్రాంగణంలో గుంటురు తూర్పు నియొజకవర్గ ఎమ్మేల్యే మొహమ్మద్ ముస్తఫా ఏర్పాటుచేసిన నిరంతర చల్లని తాగునీటి పంపులు హజిలకు సంబధీకులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నయని ప్రశంసించారు. ఇక్కడినుంచి హాజలను పవిత్ర హజ్ యాత్రకు పంపే విషయంలొ హజ్ కమిటి చైర్మన్ గౌసల్ అజాం, హజ్ కమిటి సభ్యుల సేవల కు వెలకట్టలేమన్నారు. అదికార యంత్రంగం హజ్ కమిటీ సీఈవో ఎల్ అబ్దుల్ ఖాదిర్ నేతృత్వంతో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నాయన్నారు. యంత్రంగంతో పాటు నిత్యం హజిల సేవలో నిమగ్నమైన స్వచ్ఛంద సేవకులకు సలాం చెబుతున్నానని పెర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ మైనారిటి సలహాదారులు మూఫ్తి సయ్యద్ షా మొహమ్మద్ అలీ బాగ్దాది , ఎమ్మెల్సిలు కాంట్రాక్టర్ ఇషాక్ బాషా , మొహమ్మద్ రూహుల్లా , హజ్ కమిటి సభ్యులు హఫీజ్ మన్సూర్ , ఇబాదుల్లా , వలియుల్లా హుస్సేనీ , పుంగనూరు ఖాదర్ , హజ్ కమిటి సీఈవో అబ్దుల్ ఖాదిర్ తదితరులు పాల్గోన్నారు .

## దోచుకున్నదంతా వెనక్కి రప్పించే బాధ్యత తెదేపాది

వెనక్కి రప్పించే బాధ్యత తెదేపాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై ధ్వజమెత్తారు. “జగన్‌లాంటి అవినీతిపరుడు ఎవరూ లేరని భాజపా అధ్యక్షుడే చెప్పారు. జగన్‌పై కేంద్రం ఎప్పుడు చర్యలు తీసుకుంటుందో చెప్పాలి. ప్రజాధనాన్ని దోపిడీ చేసి విదేశాల్లో దాచుకుంటున్నారు. సంపద సృష్టించేది పేదలను ధనికులను చేసేందుకే. పేదలను ధనికులను చేసే కార్యక్రమం చేపడతాం. సంపద సృష్టిస్తే ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చు. నేను ఇల్లు కట్టుకోవడానికి ఎందుకు అనుమతి ఇవ్వట్లేదు? రాష్ట్రం మీ తాత జాగీరా? మీ నాన్న సొత్తా? ఆంధ్రప్రదేశ్ ఐదు కోట్ల మంది ప్రజలది. రౌడీలను ఎక్కడికక్కడ అణగదొక్కుతాం. కుప్పంలో రౌడీయిజం చేస్తూ నాపైనే దాడికి యత్నించారు. పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైపోయింది. తప్పుడు కేసులు పెట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు” అని చంద్రబాబు స్పష్టం చేశారు.

### జగనన్న విద్యా కానుక కిట్స్ పంపిణీ

# సకాలంలో పూర్తి చేయాలి

చెబుదాం, గడప గడపకు మన ప్రభుత్వం పనులు, బిల్లుల అప్లోడ్, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పనులు, లేబర్ బడ్జెట్, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డా.వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, ఎఎంసియులు మరియు బిఎంసియులు, వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీల భవన నిర్మాణాలు, జగనన్న హౌసింగ్ ప్రోగ్రాం, వ్యవసాయం మరియు నీటి విడుదల, వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూరక్ష పథకం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జగనన్న భూ హక్కు భూ రక్షా పథకం కింద చేపడుతున్న రెండోదశ పనులను నిర్ణీత సమయం లోగా పూర్తి గావించాలన్నారు . గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి అధికారి దృష్టికి తీసుకు వచ్చిన గ్రామ, మండల స్థాయి సమస్యలను వెంటనే పరిష్కారం చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులకు చెందిన కనీస వేతనం రాష్ట్ర సగటుకు తగ్గకుండా ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు గుర్తించి పనులు చేపట్టాలని అన్నారు. ఉదయం 6.30 గంటల నుంచి 11 గంటల లోగా, సాయంత్రం 3 గంటల నుంచి ఆయా పనులు చేపట్టి సగటు వేతనం రూ.270 వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఉపాధిహామీ పథకం కింద హార్టికల్చర్ కు చెందిన పనులను ప్రారంభించి పూర్తి చెయ్యాలని పేర్కొన్నారు. ప్రాధాన్యత భవనాల నిర్మాణం పనులు సకాలంలో పూర్తి చెయ్యాలని, డిసెంబర్ నాటికి దాదాపు పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావలసి ఉందన్నారు. జగనన్న విద్యా కానుక కిట్స్ పంపిణీ సకాలంలో పూర్తి అవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు. డిజిటల్ తరగతుల ద్వారా బోధన పద్ధతులను నిర్వహించేలా చర్యలు తీసుకుని, అందుకు అనుగుణంగా ఆయా ఐ ఎఫ్ బి ఏజెన్సీలదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుంచి కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్, జివియంసి కమీషనర్ సియం సాయికాంత్ వర్మ, సిపిఓ శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, డియల్ డిఓ పూర్ణిమా దేవి, జిల్లా పరిషత్ సిఇఓ శ్రీరామమూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కె.సూర్యరావు, మున్సిపల్ కమిషనర్ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

## ఏపీ ఈఏపీసెట్ ఫలితాల విడుదల..

ఇంజనీరింగ్‌లో 76.32 శాతం మంది ఉత్తీర్ణత

అగ్రికల్చర్ 89.65 శాతం మంది ఉత్తీర్ణత

ఇంజనీరింగ్‌లో మొత్తం 2,24,724 మందికి గానూ 1,71,514 మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారు. అగ్రికల్చర్‌లో 90,573 మందికి గానూ, 81,203 మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారు. ఇంజనీరింగ్ విభాగంలో అత్యధిక మార్కులు సాధించిన టాప్ టెన్ జాబితాలో ఈసారి అంతా బాలురే ఉన్నారు. ఇంజనీరింగ్ విభాగం మొదటి ర్యాంకు158 మార్కులతో ఉమేష్ వరుణ్ అగ్రస్థానంలో ఉన్నారు. తెలంగాణా ఎమ్ సెట్‌లో కూడా వరుణ్ మూడవ ర్యాంకు సాధించారు.

విద్యార్థులకు అభినందనలు:బొత్స

ఏపీఈఏపీ సెట్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకి అభినందనలు తెలిపారు ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ. ప్రతీ విద్యార్థి గ్లోబల్ స్థాయికి ఎదగాలన్నది సీఎం వైఎస్ జగన్ ప్రయత్నమని చెప్పారు. విద్యలో ప్రవేశపెట్టిన ప్రతీ సంక్షేమ పథకం విద్యార్థుల మంచి భవిష్యత్ కోసమేనని అన్నారు. దేశంలోనే టాప్ రాష్ట్రంగా ఏపీని ఉంచుతామని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్య కోసం వెచ్చించే ప్రతీ రూపాయి రాష్ట్ర అభివృద్ధికే ఉపయోగపడుతుందని చెప్పారు. విద్య పట్ల ప్రతీ ఒక్కరికి శ్రద్ధ పెరిగిందని అన్నారు.

గత నెల 15 నుంచి 23 వరకు జరిగిన ప్రవేశ పరీక్షలకు మొత్తం 3,38,739 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 3,15,297 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో ఎంపీసీ స్ట్రీమ్‌లో 2,38,180 మందికి గాను 2,24,724 మంది, బైపీసీ స్ట్రీమ్‌లో 1,00,559 మందికి గాను 90,573 మంది పరీక్ష రాశారు. కోవిడ్ సమయంలో తొలగించిన ఇంటర్మీడియెట్ వెయిటేజ్ మార్కులను ఈసారి పరిగణలోకి తీసుకుని ఫలితాలను ప్రకటించారు.

## మనోజ్ బాబు హఠాన్మరణం పార్టీకి

# తీరని లోటు



విశాఖపట్నం (విజయభాను న్యూస్):

వైస్సార్సీపీ సీనియర్ నాయుకులు, పార్టీ ఆవిర్భావనికి ముందునుండి పార్టీ అభివృద్ధి కోసం అంకిత భావంతో పనిచేసిన మాదినేని మనోజ్ బాబు అకాల మరణానికి చింతిస్తూన్నామని విశాఖపట్నం నగర వైకాపా నాయకులు పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నామని ఎమ్మెల్సీ వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకేరాజు, కార్పొరేటర్లు కటారి అనిల్ కుమార్ రాజు, కంపా హనోక్, విశాఖ కార్యాలయ ఇంచార్జ్ రవి రెడ్డి తదితరులు ఘనంగా నివాళు లర్పించారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ

# ఎమ్మెల్యేకు సిఐటియు వినతి



నంద్యాల (విజయభాను న్యూస్) : రాష్ట్రవ్యాప్తంగా పట్టణ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పిఎఫ్ , ఈ ఎస్ ఐ , రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యాలను కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని వీటితో పాటు ఈ క్రింది సమస్యలను పరిష్కారం దిశగా కృషి చేయాలని కోరుతూ నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి భాస్కరాచారి, అధ్యక్షుడు కృష్ణయ్య, నాయకులు రామకృష్ణ, ఆదాము, నాగేశ్వరరావు, లతోపాటు 100 మంది మున్సిపల్ కార్మికులు పాల్గొనడంజరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, మున్సిపాలిటీలలో పనిచేసే కార్మికులకు జి.ఓ.నెం:7 ప్రకారం స్కిల్డ్ , సెమీ స్కిల్డ్ వేతనాలను అమలు చేయాలని, అర్హులైన వారందరికీ ఇల్లు స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, నంద్యాల మున్సిపాలిటీ నుండి తొలగించిన 44 మంది కార్మికులకు హైకోర్టు తీర్పు ప్రకారం 18 నెలల వేతనాలు చెల్లించాలని, ఇటీవల ఆకస్మికంగా చనిపోయిన మున్సిపల్ కార్మికుడు తులసీరామ్ మధు కుటుంబాన్ని ఆదుకోవాలి. ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.

# పూర్వ ప్రాథమిక విద్య భవిష్యత్తు కు పునాది

## “జనబాగీదారీ” కార్యక్రమ ర్యాలీ లో ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి



గొలుగొండ (విజయభాను న్యూస్) : చిన్నారులు 6 సంవత్సరాల లోపు చూసిన అంశాలు, విన్న పాటలు, కథలు వారి మనస్సుకు హత్తుకునేలా అంగన్వాడీ కేంద్రాలు ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నారని గుండుపాల సెక్టార్ ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఐ సత్యవతి అన్నారు. బుధ వారం శివారు ప్రాంతాల్లో ముంగర్ల పాలెం,శీతకండి గ్రామాల్లో సమగ్ర అవగాహన కోసం వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, సచి వాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులుతో కలసి ’జన బాగీదారీ” కార్యక్రమ ర్యాలీ లు నిర్వహించారు. వివధ రూపాల్లో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కీ.శే కుబిరెడ్డి శ్రీను కుటంబానికి అండగా నిలిచిన దాతలు

## వైసీపీ సీఈసీ సభ్యులు పైలా చేతుల మీదుగా అందజేత



పరవాడ, (విజయభాను న్యూస్) :పరవాడ గ్రామానికి చెందిన కీ.శే కుబిరెడ్డి శ్రీను అతి చిన్న వయస్సులోనే కిడ్నీ సంబంధిత వ్యాధి కారణంగా మరణించడం జరిగింది. శ్రీను కుటుంబాన్ని కాస్త ఆర్థికంగా అండగా నిలిచేందుకు బొంకుల దిబ్బ మరియు నూకాంభిక యూత్ 88000/- రూ, మరిడిమాంబ యూత్ 20000/-రూ మరియు ఫోటోగ్రాఫర్స్ ఆసోషియేషన్ సభ్యులు 25000/- రూ మొత్తం 1,33,000/- రూపాయలను రాష్ట్ర సి ఇ సి సభ్యులు పైల శ్రీనువాసరావు గారు చేతుల మీదుగా కుబిరెడ్డి శ్రీను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు , వై.యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైల హరీష్ , రెడ్డి శ్రీనువాసరావు, పైల పైడింనాయుడు , వర్రి హరి మరియు యూత్ సభ్యులు , ఫోటోగ్రాఫర్స్ అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ రెండో వార్డ్ బ్యాంకోలని, వలందపేట ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న విద్య కానుక అందజేత

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పిల్లల యొక్క ఉజ్వల భవిష్యత్తు కొరకు, వారి అభ్యున్నత కొరకు ప్రవేశపెట్టిన పథకం జగనన్న విద్యా కానుక. జీవీఎంసీ రెండో వార్డు ప్రభుత్వ పాఠశాల్లో 2వ వార్డు ఇంచార్జి శిల్లా సరళ రాణి, కరుణాకర్ రెడ్డి జగనన్న విద్యాలి కానుక అందజేశారు ఈ సందర్బంగా సరళ రాణి మాట్లాడుతూ జగనన్న ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ 4వ విడత విద్యా కానుక ద్వారా పిల్లలకు స్కూల్ బ్యాగులు,పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ తో పాటుగా బూట్లు అందజేయడం పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అంతేకాకుండా అమ్మ ఒడి, విద్య దీవన, గోరుముద్ద, రాగి జావా, ఇంగ్లీష్ మీడియం, నాడు నేడులి కార్యక్రమాలతో స్కూలు రూపురేఖలు మార్చే విధంగా పిల్లల జీవితాల్లో వెలుగులు తీసుకుని వచ్చే కార్యక్రమాన్ని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి,సీనియర్ నాయుకులు చిల్లా సూరినారాయణ, యువ నాయుకులు బొండ కిరణ్ శీరపు నర్సింగ్, మహిళా అధ్యక్షురాలు చిల్ల ప్రమీల, పీతల రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితుడికి చేయూత



ములగాడ (విజయభాను న్యూస్) : పివిఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్టు అద్వైర్యంలో ట్రస్టు సభ్యుల బృందం 59వ వార్డు గణపతినగర్ లోని ఓ క్యాన్సర్ బాధితునికి బుధవారం పదివేల రూపాయల నగదును ట్రస్టు వ్యవస్థాపకులు, జివిఎంసి 60వ వార్డు కార్పొరేటర్ పివి సురేష్ చేతులమీదుగా అందజేయటం జరిగింది.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ప్రజాసేవలో భాగస్వాములు కావాలని,

తద్వారా సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలకు విద్యార్థులు సక్రమైన ప్రణాళికతో నిరంతరం సాధన చేయాలి



భీమునిపట్నం విజయభాను న్యూస్ : స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుదవారం జే కే సి మరియు ఐఏసిఈ( ఇండియన్ అకాడమీ ఫర్ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్స్) విశాఖ వారి ఆధ్వర్యంలో మూడు రోజుల కెరియర్ గైడెన్స్ అండ్ కాంపిటీటివ్ ఎగ్జామ్ ప్రిపరేషన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల పాల్గొని మాట్లాడుతూ పోటీ పరీక్షలకు విద్యార్థులు సక్రమైన ప్రణాళికతో నిరంతరం సాధన చేస్తే తప్పకుండా ప్రభుత్వ ఉద్యోగం సాధించగలరని దిశా నిర్దేశం చేశారు.అనంతరం ఐఏసిఈ నుండి వచ్చిన ట్రైనర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ తర్వాత ఉన్నటువంటి అనేక ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను వివరించి వాటికి మన విద్యార్థులను సంసిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ఐఏసిఈ తో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఎం రాజేశ్వరరావు జెకెసి కోఆర్డినేటర్ మాధురి మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# జ్యోతిష్యం సమాజానికి దిక్సూచి




కాకినాడ, విజయభాను న్యూస్ : జ్యోతిష్యం సమాజానికి దిక్సూచి అని కాబట్టి అధికారికంగా ప్రామాణిక శాస్త్రం గా గుర్తించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ అంతర్జాతీయ జ్యోతిష్య సదస్సు తీర్మానం చేసింది. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ స్థాయి లో జరిగే ఈ జోతిష్య సదస్సు బుధవారం కాకినాడ లో చల్లా వారి కళ్యాణ మండపంలో ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ సరిపెల్ల శ్రీరామ చంద్ర మూర్తి ఆధ్వర్యంలో జరిగింది. ప్రముఖ పండితులు మేడవరపు సంపత్ కుమార్ వాత్సల్యభారతి, ఉపాధ్యక్షులు మద్దాలి శ్రీనివాస రావు, చల్లా శ్రీనివాస నిరంజన్ దంపతులు దీపారాధన చేసి సదస్సు ను ప్రారంభించారు. వింజరపు జనార్దనమ్ దీక్షితుల సుబ్రహ్మణ్యం పరాశర అకాడమీ ఆఫ్ ఆస్ట్రాలాజికల్ సైన్సెస్ అధిపతి నాగులాపల్లి మహేష్ చంద్రర్ భరద్వాజ్ పాల్గొన్న ఈ సదస్సు లో వివిధ అనుబంధ శాస్త్ర పండితులు పరిశోధన పత్రాలు సమర్పించారు . ఈ సమ్మేళనంలో జ్యోతిష్య నిపుణులు మాట్లాడుతూ, మేథ్స్, సైన్స్, సైకాలజీ కోర్సుల వలే జ్యోతిష్యాన్ని కూడ పాఠ్యాంశాల్లో మరింతగా అభివృద్ధి చేయాలని కోరారు. ప్రభుత్వం ఈ శాస్త్రాన్ని సరియైన రీతిలో ఉపయోగించుకుంటే, మరిన్ని సత్ఫలితాలు పొందవచ్చని తెలిపారు. ఇది పరిపూర్ణ శాస్త్రం అని, సుప్రీంకోర్టు కూడ దీన్ని విజ్ఞాన శాస్త్రం అని తీర్పును ఇచ్చింది కాబట్టి ప్రభుత్వాలు ఎటువంటి సంశయం,సంకోచం లేకుండా ఈ శాస్త్రాన్ని ప్రజలలోకి తీసుకుని వెళ్ళాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పంచాంగ కర్త జోతిష్యవాస్తు ముహూర్త పండితులు డా. సరిపెల్ల శ్రీరామచంద్ర మూర్తి కి మహామహోపాధ్యాయ పురస్కారం అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో వింజరపు జనార్దన్, దీక్షితులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# నాయుడు గారు కుండ బిర్యానీ విశాఖలో కూడా విజయవంతం అవుతుంది

## రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం




అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) :మంచి రుచికరమైన తెలుగు వంటకాలను సౌకర్యవంతమైన రెస్టారెంట్ లో అందించే అగ్రగామిగా పేరుందిన వెంకటేశ్వర ఫుడ్స్ నాయుడు గారు కుండ బిర్యానీ విశాఖలో కూడా విజయవంతం అవుతుందని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బుధవారం దాబా గార్డెన్ రోడ్ జ్యోతి థియేటర్ లేడీస్ గేట్ దగ్గర లో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటేశ్వర ఫుడ్స్ వారి నాయుడు కుండ బిర్యానీ రెస్టారెంట్ ను అసెంబ్లీ స్పీకర్ తమిళం సీతారాం ముఖ్యఅతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ రాష్ట్రానికి ఎగ్జిక్యూటివ్ రాజధానిగా ఎదుగుతున్న విశాఖలో హోటల్ రంగానికి మంచి డిమాండ్ ఉందని అన్నారు. పర్యాటక రంగంలో కూడా విశాఖ ప్రథమ స్థానంలో ఉందన్నారు. దేశ విదేశాల నుండి వచ్చే ప్రజలకు, పర్యాటకులకు మంచి నాణ్యమైన రుచికరమైన ఆహార వంటకాలను సరసమైన ధరలకు అందించే రెస్టారెంట్లు హోటల్లు మరిన్ని రావలసిన అవసరం ఉందన్నారు.

విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఏడు సంవత్సరాల పైగా అనుభవంతో మూడు రాష్ట్రాలలో నాయుడు గారి కుండ బిర్యాని వ్యాపారాన్ని రెస్టారెంట్లో ఏర్పాటు చేసి విజయవంతంగా నడుపుతూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సంస్థ వ్యవస్థాపకులు శ్రీదేవి కృషి అభినందనీయమని కొనియాడారు.

# ఓమ్ని హాస్పిటల్స్ నందు రక్తదాన శిబిరానికి విశేష స్పందన



విశాఖపట్నం(విజయభాను న్యూస్) :ఓమ్ని హాస్పిటల్స్ విశాఖపట్నం నందు గొప్ప రక్త దాన శిభిరం జరిగింది. “గివ్ బ్లడ్, గివ్ ప్లాస్మా, షేర్ లైఫ్ , షేర్ ఆఫెన్ “ అను ఈ సంవత్సరపు నేపధ్యం ని బలపరుచుతూ ఓమ్ని హాస్పిటల్స్ మరియు గిగిల్స్ బై ఓమ్ని అర్. కె. హాస్పిటల్స్ కు చెందిన సుమారు 45 మంది స్త్రీ, పురుషులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ప్రస్తుతము బ్లడ్ బ్యాంకు ల యందు ఎదురవుతున్న రక్త కొరతను పరిగణములోనికి తీసుకున్న ఓమ్ని హాస్పిటల్స్ వారు నగరానికి చెందిన లయన్స్ బ్లడ్ బ్యాంకు వారితో కలసి ఈ శిభిరాన్ని నిర్వహించారని ఆసుపత్రి డైరెక్టర్ అబ్బురెడ్డి తెలియ చేశారు. ఈ విధమైన రక్తదాన శిబిరాలని ప్రతి ఆరు నెలలకొకసారి నిర్వహిస్తూ తమవంతు భాద్యతపూర్వకముగా సహాయ సహకారాలను అందిస్తారని తెలిపారు. ఓమ్ని హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ దామోదర్ , ఫిజిషియన్ డాక్టర్ జె.వి. సృజన్ , హాస్పిటల్ సి.యి.ఓ. డాక్టర్ బ్రహ్మాజీ గారు ఈ శిభిరంలో పాల్గొని మనమిచ్చే ఒక్క యూనిట్ బ్లడ్ ద్వారా క్లిష్టమైన ముగ్గురి ప్రాణాలను నిలబెట్టే ప్రాణదాతలవు తామని తెలియ చేస్తూ, కార్యక్రమములో పాల్గొన్న ఉద్యోగులను కొనియాడారు. ఈ కార్యక్రమములో లయన్స్ బ్లడ్ బ్యాంకు ట్రస్టీ చైర్మన్ దుర్గప్రసాద్, సి.ఎం.ఓ. డాక్టర్ అజంతా బారుఆహ్ మరియు ఆసుపత్రి సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కాకినాడ ఆర్డీవోగా సత్యనారాయణ



కాకినాడ (విజయభాను న్యూస్) : కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారిగా(ఆర్డీవో) ఎన్వివి సత్యనారాయణ బాధ్యతలు చేపట్టారు. బుధవారం సత్యనారాయణ కాకినాడలో ఉన్న ఆర్డీవో కార్యాలయంలో బాధ్యతలను తీసుకున్నారు. సత్యనారాయణ జిల్లా పరిషత్ సీఈఓగా విధులు నిర్వహిస్తూ ఆర్డిఓగా తన మాతృ రెవిన్యూ శాఖకు వచ్చారు. గతంలో ఇదే చోట ఆర్డిఓగా పనిచేసిన బివి రమణను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు కల్పించింది. రమణకు ఇంకా ఎక్కడ ప్రభుత్వం పోస్టింగును ఇవ్వలేదు. సత్యనారాయణకు సౌమ్యుడుగా పేరు సంపాదించుకున్నారు. బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ అనంతరం కలెక్టరేట్లో కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లాను, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియను, డీఆర్వో కె శ్రీధర్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు.

# అక్రమ స్థలం స్వాధీనం



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : గత శనివారం గ్రామోద్యోగుల భవనాన్ని అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నేలమట్టం చేయగా దానిని భీమిలీ ప్రెస్ క్లబ్ సభ్యులు అధి కారుల దృష్టికి తీసుకొని వెళ్లగా అధికారులు వెంటనే స్పందించి ఆ స్థలాన్ని స్వాధీనం చేసు కొని వి.అర్.ఓ ల జిల్లా అధ్య క్షులు వెంకట అప్పారావు, మండల అధ్యక్షులు శ్యామ్, వి.అర్.ఓ లు కాగుపాటి శ్రీను వెంకట రావు తదితరులు ఆ స్థలములో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

# శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం వద్ద అన్నసంతర్పణ

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం ప్రథమ వార్షికోత్సవం భీమిలి మండలం, టి.నగరపాలెం పంచాయతీ,గొల్లలపాలెం గ్రామంలో బుధవారం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా సాయంత్రం 4గంటలకు స్వామి వారి ఊరేగింపు ,5.30 గంటలకు సదస్సు పుష్పాంజలి,

రాత్రి 9.30 కు శ్రీ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# డాక్టర్ మణి భూషణ్ ఆర్గానిక్ షాప్ ప్రారంభం

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ వారి అద్వర్యం లో టీవీ టూరిజం మరియు డిజిటల్ వీడియోస్ వారి నిర్వహణలో స్థానిక ఎం వి పి కాలనీ లో గల సంస్థ కార్యాలయం లో ప్రముఖల సమక్షంలో అంగరంగ వైభవంగా ఆర్గానిక్ షాప్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నరవ ప్రకాశరావు విచ్చేశారు.

# విజయభాను

## సంపాదకీయం

### డిజిటల్ అభద్రత !

డిజిటల్ ఇండియా అంటూ ప్రధాని నుంచి కిందిస్థాయి నేతల వరకూ ఇచ్చే నినాదాల్లోని డొల్లతనాన్ని కోవిన్ పోర్టల్‌లో వ్యక్తిగత డేటా చౌర్యం మరోసారి ఎత్తిచూపింది. కనీసం 110 కోట్ల మంది వ్యక్తిగత సమాచారాన్ని నమోదు చేసిన కోవిన్ పోర్టల్‌కే భద్రత కల్పించలేని కేంద్రం డిజిటల్ ఇండియా ఎలా సాధిస్తుంది? మనదేశం వేగంగా డిజిటలైజ్ అవుతోంది. కోవిడ్ వ్యాక్సినేషన్ చేయించుకున్న ప్రతి ఒక్కరి పేరు, జండర్, పుట్టిన తేదీ, టీకా తేదీ, స్థలం, ఆధార్‌కార్డు, పాన్ కార్డు, పాస్‌పోర్టు, ఓటర్ ఐడి తదితర సమాచారం కోవిన్ పోర్టల్‌లో నమోదైంది. దేశ జనాభాలో అత్యధికుల నుంచి సేకరిస్తున్న ఈ సమాచారానికి భద్రత కల్పించగలరా? అని అప్పట్లోనే నిపుణులు ప్రశ్నించారు. కోవిడ్–19 నిర్వహణ కోసం ఆరోగ్య సేతు యాప్‌ను తప్పనిసరి చేయాలన్న కేంద్రం నిర్ణయంపై ఏడాది క్రితం సాంకేతిక నిపుణుడు ఒకరు కర్ణాటక హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేశారు. ప్రజల సమాచారం భద్రతకు కేంద్రం భరోసా ఇవ్వగలదా? అని ఆయనతోపాటు పలువురు ప్రశ్నించారు. ఆ సందేహాలు నిజమని టెలిగ్రామ్‌లో తీఅలో కోవిన్ సమాచారం తాజా లీక్ స్పష్టం చేసింది. కేంద్రం ఎప్పటిమాదిరిగానే వాటిని ఖండించింది. కోవిన్ పోర్టల్‌లో డేటా ఉల్లంఘన జరిగిందా? లేదా? అనే ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు సైతం ఆరోజు అధికారులెవరూ అందుబాట్లో లేకపోవడం గమనార్హం. అంతా బాగానే ఉందంటూ ప్రకటనలు మాత్రమే విడుదలయ్యాయి. అంతేకాదు ఇప్పటివరకూ ఈ అంశంపై దర్యాప్తు ప్రారంభం కాలేదు. సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని కంప్యూటర్ హ్యాకింగ్ గ్రూప్ ది ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఇఆర్‌టి–ఇన్) ఎటువంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. వ్యక్తిగత సమాచారంతోసహా గోప్యతను రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుగా 2017లో సుప్రీంకోర్టు సమర్థించినప్పటికీ, ప్రభుత్వం డేటా రక్షణ బిల్లును నేటికీ ఆమోదించలేదు.

కేంద్రం గొప్పగా చెప్పుకుంటున్న డిజిటల్ ఇండియా మాస్టర్ ప్లాన్‌లలో సైబర్ సెక్యూరిటీ ఆడిట్, ఫోరెన్సిక్ విశ్లేషణ, ప్రాథమిక భద్రతా చర్యలు లేవు. డేటా సేకరణ పెంచాలని కోరుకుంటున్న మోడీ ప్రభుత్వం దానిని రక్షించడానికి ఆసక్తికనపరచకపోవడం ప్రజలందరికీ అతిపెద్ద విపత్తుగా మారబోతోంది. గతంలో ఢిల్లీలోని ఎయిమ్స్‌పై హ్యాకర్లు దాడి చేసి డేటా తస్కరించడం, రూ.200 కోట్లు ఇవ్వాలంటూ బ్లాక్ మెయిల్ చేయడం, భారత వైద్య పరిశోధన మండలి (ఐసిఎంఆర్)పై పంజా విసిరిన తీరు మన భద్రత పరిస్థితిని తేటతెల్లం చేసింది. ఎయిమ్స్‌లో దేశంలోని ప్రముఖుల సమాచారం నిక్షిప్తమై ఉండటం గమనార్హం. సైబర్ దాడులపై అధ్యయనం చేసే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) క్లౌడ్ ఎస్ఇకె నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఈ తరహా దాడులు పెరుగుతున్నాయి. హెల్త్‌కేర్ రంగంలో దాడులకు గురవుతున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. హెల్త్ కేర్ సమాచారం కోసం హ్యాకర్లు దాడులు చేస్తారని, ఆ సమాచారాన్ని ఇన్సూరెన్స్ కంపెనీలతోపాటు వైద్య, ఆరోగ్య రంగానికి చెందిన వివిధ కార్పొరేట్ సంస్థలకు భారీ మొత్తాలకు అమ్ముకుంటున్నారని క్లౌడ్ ఎస్ఇకె సంస్థ సర్వే వెల్లడించింది.

అమెరికా, చైనా, రష్యా, ఫ్రాన్స్ తదితర దేశాలు తమ డిజిటల్ వ్యవస్థల భద్రత కోసం ప్రభుత్వ సర్వర్లన్నింటినీ ఒకే పోర్టల్ పరిధిలోకి తీసుకొచ్చి, పటిష్టమైన రక్షణ వ్యవస్థలను అభివృద్ధి చేశాయి. మనదేశంలో తాత్కాలిక ప్రయోజనాలు మినహా ఆ తరహా ఆవిష్కరణలపై పాలకులు శ్రద్ధ చూపకపోవడంతో పరిస్థితి దిగజారుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే దేశ భద్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టకుండా జరిగే డిజిటలైజేషన్ ప్రక్రియ మొదటికే మోసంగా మారుతుంది. 2021లో కోవిన్ డేటా లీకైనట్టు ఆరోపణలు వచ్చినప్పుడు సిఇఆర్‌టితో దర్యాప్తునకు ఆదేశించింది. ఆ దర్యాప్తు వివరాలు నేటికీ ప్రజలకు అందుబాట్లో లేవు. ఈ మొత్తం వ్యవహారంపై కూలంకుషంగా దర్యాప్తు చేయాలి. భారతీయుల వ్యక్తిగత సమాచార భద్రతలో జరిగిన ఇంత తీవ్ర ఉల్లంఘనకు బాధ్యులైన వారిని గుర్తించి, కఠినంగా శిక్షించాలి. ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని పూర్తి భద్రతనిచ్చే సంపూర్ణ రక్షణ వ్యవస్థ సాకారం కావాలి.

## కేంద్ర పథకాల లబ్ధిదారులతో కోటి సెల్ఫీల కార్యక్రమం

**- విశాఖ పర్యటనలో బీజేపీ నేషనల్ సోషల్ మీడియా ఇన్చార్జి సుజాత పాండే**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : బీజేపీ నేషనల్ సోషల్ మీడియా ఇన్చార్జ్ సుజాత పాండే విశాఖపట్నం పర్యటన సందర్భంగా భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యాలయం లో బీజేపీ జిల్లా మహిళా మోర్చా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత పాండే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలతో లబ్ది పొందిన లబ్ధిదారులతో కోటి సెల్ఫీ కార్యక్రమాలు ఏ విధంగా చేపట్టాలో దిశా నిర్దేశం చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి పోలింగ్ బూత్ స్థాయి వరకు తీసుకెళ్లాలని అన్నారు. కమిటీ సభ్యులందరు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండేటట్లుగా దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జి రోహిణి వత్సవాయి, బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కారుభుక్త పద్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు తలాడ గిరిజ, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి కళ్యాణి, వార్డు అధ్యక్షురాలు స్పందన తదితరులు పాల్గొన్నారు.

## పోర్టు గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ రక్త దాతల దినోత్సవం

**రక్తదాతలను ఘనంగా సత్కరించిన పోర్టు అధికారులు**



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రిలో రక్తదానం కార్యక్రమాన్ని నిర్వించారు. ఆజాదీ కా అమృత్ మహెూత్సవ్ లో భాగంగా రక్తదాత్ అమృత్ మహెూత్సవ్ పేరుతో ఈ కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబె ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తరచుగా రక్తదానం చేసే దాతలను గుర్తించి వారిని పోర్టు అధికారులు ఘనంగా సత్కరించారు.

పోర్టులోని అన్ని విభాగాలలో రక్తదానంపై ప్రమాణం చేశారు. పోర్టు ఆసుపత్రిలో 35 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పోర్టు డిప్యూటీ చైర్మన్ మాట్లాడుతూ రక్తదానం యొక్క ఆవశ్యకతను వివరించారు. అంతే కాక స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వాలంటీర్లను ఆయన అభినందించారు. రక్తదానం చేయడం వల్ల అది అత్యవరసరంగా అవసరమైన రోగులకు ఎంతో ఉపయోగపడుతుందని డిప్యూటీ చైర్మన్ అన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలకు ఆయన ప్రశంశా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోర్టు చీఫ్ మెడికల్ అధికారి డా ఉషా దేవి, విభాగాధిపతులు, సీఐఎస్ఎఫ్ కామాండెంట్, గోల్డేన్ జూబ్లీ ఆసుపత్రి సిబ్బంది, ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్లాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సే సీఎం జగన్ లక్ష్యం

**- ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి**

**- పార్టీ అనుబంధ విభాగాల సమావేశంలో ఎంపి విజయసాయిరెడ్డి**






అమరావతి (విజయభాను న్యూస్): రాష్ట్రంలో ప్రజా శ్రేయస్సే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని, పేద ప్రజల,బలహీనవర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, అన్ని వర్గాల సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిగారు పని చేస్తున్నారని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కోఆర్డినేటర్, పార్టీ అనుబంధ విభాగాల ఇంచార్జి విజయసాయిరెడ్డి అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నాడు పార్టీ అనుబంధ విభాగాలు డాక్టర్లు, క్రిస్టియన్, మైనారిటీ, ప్రచార, చేనేత విభాగాల అధ్యక్షులు, జోనల్ ఇంచార్జీలు, జిల్లా అధ్యక్షులతో విజయసాయిరెడ్డి వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ గారు చేస్తున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాలు తిప్పికొట్టాలిని పిలుపునిచ్చారు. ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ దాని అనుకూల మీడియా, సోషల్ మీడియాలో దురుద్దేశంతో ప్రభుత్వంపై కృత్రిమంగా ప్రజావ్యతిరేకతను సృష్టించే కుటిలప్రయత్నాలు జరుగుతున్నాయని, అలాంటి దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సామాన్య ప్రజానీకం మేలు కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల అమలు చేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని సాగుతున్న ప్రచారంలో ఇసుమంత కూడా వాస్తవం లేదన్నారు. జగన్ గారి నిర్ణయాలతో రాష్ట్రం అన్ని రంగాలలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని వెల్లడించారు.గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్యలో ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు.

ఏ.పీలో అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలు దేశానికి రోల్ మోడల్ గా నిలిచాయని,పలు రాష్ట్రాల అధికారుల మన రాష్ట్రానికి వచ్చి అధ్యయనం చేస్తున్నారని చెప్పారు..పార్టీ కమిటిలను త్వరగా భర్తీ చేసి, మళ్లీ 2024 అధికారమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాల విమర్శలకు కౌంటర్ ఇచ్చేందుకు క్షేత్రస్థాయి నుంచి సిద్ధంగా ఉండాలని చెప్పారు..

**ప్రతి పార్టీ అనుబంధ విభాగానికి ముగ్గురు ఉపాధ్యక్షులు....**

**పార్టీ పటిష్టతకు మూడు ప్రాంతాలుగా 8 జోన్లుగా విభజన....**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సౌలభ్యం కొరకు అనుబంధ విభాగాలను మూడు ప్రాంతాలుగా విభజన చేసినట్టు ఆయన చెప్పారు..రాష్ట్ర పార్టీ విభాగానికి అధ్యక్షుడు ఉంటాడు..అధ్యక్షుడుతో పాటుగా ఉత్తరాంధ్ర– గోదావరి జిల్లాల నుండి ఒక ఉపాధ్యక్షుడు .. కోస్తాంధ్ర జిల్లాల నుండి ఒక ఉపాధ్యక్షుడు, రాయలసీమ జిల్లాల నుండి ఒక ఉపాధ్యక్షుడుని నియమించడం జరుగుతుందని చెప్పారు..ఈ ముగ్గురు పార్టీ అనుబంధ విభాగ అధ్యక్షుడు కింద పని చేస్తారని తెలిపారు..

అలాగే మొత్తం రాష్ట్ర పార్టీ అనుబంధ విభాగాలను ఎనిమిది జోన్లగా విభజన చెయ్యడం జరిగిందని ఇప్పటికి ప్రతి జోన్ నుండి జోనల్ ఇంఛార్జీని నియమించడం జరిగిందన్నారు.

వీటికింద జిల్లా పార్టీ అనుబంధ విభాగ కమిటి పని చేస్తుందని చెప్పారు..ఎన్నికలు సమిపిస్తున్నందునా మొత్తం భారం అనుబంధ విభాగ అధ్యక్షుడు మీద పడకుండా ప్రాంతాల వారీగా ఉధ్యక్షులను నియమించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం నాడు పార్టీ కార్యాలయంలో డాక్టర్ల విభాగ అధ్యక్షుడు బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ విభాగ అధ్యక్షుడు మేడిది జాన్సన్, ప్రచార విభాగ కమిటీ అధ్యక్షుడు ఆర్.ధనుంజయ రెడ్డి, చేనేత విభాగ అధ్యక్షుడు గంజి చిరంజీవి నేతృత్వంలో అనుబంధ విభాగాలు సమావేశం జరిగింది.. ఈ సమావేశాలకు ఎంపీ మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## బ్లడ్ డొనేషన్ లో యువత పాత్ర కీలకం

**- గెట్ క్వాంటిఫైడ్ మార్కెటింగ్ హెడ్ ముఖేష్**



తాటిచెట్ల పాలెం (విజయభాను న్యూస్) : వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా బుధవారం స్థానిక పోర్ట్ గోల్డెన్ జూబ్లీ హాస్పటల్ లో బ్లడ్ డొనేషన్ క్యాంప్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో నిర్వహించారు, విశాఖ పోర్టు ముఖ్య అధికారులతో పాటు పోర్ట్ హాస్పటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ మరియు మెడికల్ స్టాఫ్ పాల్గొన్న ఈ క్యాంప్ లో, విశాఖ, హైదరాబాద్, బెంగులూరు కేంద్రాలుగా నిర్వహించ బడుతున్న గెట్ క్వాంట్ ఫైడ్ విశాఖ బ్రాంచ్ కి చెందిన ముఖ్య అధికారి సాయి తో పాటు మార్కెటింగ్ హెడ్ ఎండా రాజ సత్య ప్రసన్న ముఖేష్ బ్లడ్ డో నేట్ చేసి యువతకు ఆదర్శం గా నిలిచారు, కరోనా తరువాత దేశంలో రక్త నిల్వలకు భారీ కొరత ఏర్పడింది అనీ, యువత ప్రతి సందర్భంలో వివిధ బ్లడ్ బ్యాంక్స్ వారు నిర్వహించే బ్లడ్ డొనేషన్ క్యాంప్ లకు వచ్చి రక్త దానం చేస్తే ఈ కొరత అధిగమించి, ఎన్నో ప్రాణాలు కాపాడే వారు అవుతారు అని ఈ సందర్భంగా ముఖేష్ అన్నారు, క్లినికల్ న్యూట్రిషన్ లో విశాఖ కేంద్రంగా కార్యకాపాలు నిర్వహిస్తూ అనేక రకాల సేవలతో ఎంతొ మంది క్లైంట్స్ తో విజయ వంతం గా ముందుకు సాగుతుంది గెట్ క్వాంటిఫైడ్ సంస్థ, షుగర్, బీపీ, థైరాయిడ్, అదిక భరువు తగ్గడం, బరువు పెరగడం ఇలాంటి అనేక రకాల అంశాలలో కేవలం ఫుడ్ ను మానిటర్ చేస్తూ అదిక మందులతో నిమిత్తం లేకుండానే క్యూర్ చేస్తూ ప్రశంశలు పొందుతున్నారు అని, గెట్ క్వాంటిఫైడ్ మార్కెటింగ్ హెడ్ ముఖేష్ తెలియజేశారు .

## మంత్రి కాకాణి కోర్టులోనే ఫైల్స్ దొంగతనం చేశారు: లోకేశ్

నెల్లూరు, (విజయభాను న్యూస్) : తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని పడమటినాయుడుపల్లిలో రైతులతో ముఖాముఖిలో పాల్గొన్నారు.

సోమశిల హైలెవల్ కాలువ పనులపై చర్చించారు. వరదల సమయంలో డ్యామ్, గోడలు దెబ్బతిన్నా వైకాపా ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే సోమశిల జలాశయం సమస్యలు పరిష్కరించి, వలసలు లేకుండా చేస్తామని లోకేశ్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అనిల్ కుమార్, మంత్రి కాకాని గోవర్ధన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఇరిగేషన్ మంత్రిగా అనిల్ కుమార్ సాధించింది ఏమీ లేదని, వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కోర్టులో ఫైల్స్ దొంగతనం చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. రైతుల ఆత్మ హత్యల్లో ఏపీ మూడో స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉందని లోకేశ్ ఆరోపించారు.

# నాడు రక్త తర్పణం - నేడు రక్త దానం

## గివ్ బ్లడ్ - సేవ్ ప్లాంట్



గాజువాక (విజయభాను న్యూస్ ): నాడు 32 మంది ప్రాణత్యాగంతో ఏర్పడిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని, నేడు రక్తదానంతో ప్లాంట్ ను పరిరక్షించుకోవాలనే మహోన్నత ఆశయంతో స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) తలపెట్టిన రక్తదానం అవిశ్రాంతంగా గడచిన ఆరు సంవత్సరాలుగా జరగడం అనేది గొప్ప విషయమని ప్రముఖ వైద్యులు డాక్టర్ కె రామ్మూర్తి అన్నారు. స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం ఉక్కునగరం లోని సి డబ్ల్యు సి -1 వద్ద ఉదయం 7 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించారు. దీనిలో రెడ్ క్రాస్, లైఫ్ షేర్, లైన్స్ క్లబ్ రక్త నిధి సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్టీల్ ప్లాంట్ సిఎండి అతుల్ భట్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలు కాపాడగలుగుతామని ఆయన వివరించారు. ఈ మహోన్నత కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు పాల్గొనడం ద్వారా సంస్థకు సమాజంలో మరింత గౌరవాన్ని ఇస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు.స్టీల్ ప్లాంట్ సి ఐ ఎస్ ఎఫ్ కమాండెంట్ అత్తర్ మహమ్మద్ అనీఫ్ మాట్లాడుతూ నేడు దేశంలో రక్తం లభ్యత చాలా తగ్గుతోందని తద్వారా ప్రాణాలు కోల్పోతున్న సంఖ్య మరింత పెరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి రక్తదాన శిబిరాలు జరగడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడుకో గలుగుతున్నామని ఆయన అన్నారు. దీనిలో పాల్గొన్న రక్తదాతలను ఆయన అభినందించారు. రక్తదాతలకు ఆయన జ్ఞాపికలను అందజేశారు. గుర్తింపు యూనియన్ అధ్యక్షులు కె ఎస్ ఎన్ రావు, జె రామకృష్ణ, వైయస్సార్ టి యు సి అధ్యక్షులు వై మస్తానప్ప, డివిఆర్ యూనియన్ అధ్యక్షులు డివి రమణారెడ్డి ఈ రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు ఎన్ రామారావు, స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్, అధ్యక్షులు వైటిదాస్, ప్రధాన కార్యదర్శి యు రామస్వామి, స్టీల్ సిఐటియు నాయకులు బి అప్పారావు, కె గంగాధర్, యు వెంకటేశ్వర్లు, టి వి కె రాజు, నీలకంఠం, కృష్ణమూర్తి, మరిడయ్య, పుల్లారావు తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు పర్యవేక్షణలో అధిక సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు.

# కణితి హైస్కూల్లో జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ



గాజువాక (విజయభాను న్యూస్) : 87 వ వార్డ్ కణితి హై స్కూల్ లో జగనన్న విద్యా కానుక కిట్లును విద్యార్థులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 87 వార్డ్ వైఎస్ఆర్సిపి నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులందరికీ కూడా వారు చేతుల మీదుగా జగనన్న విద్యా కానుక కిట్లు అందజేశారు.అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వరుసుగా 4వ ఏడాది కూడా విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు ఇచ్చారని,అలాగే అమ్మ ఒడి ద్వారా ప్రతి తల్లి అకౌంట్లో డబ్బులు వేయడం జరుగుతుందని అన్నారు. నాడు నేడు ద్వారా ప్రతి స్కూల్స్ ను కూడా అభివృద్ధి చేయడం జరిగింది కనుక ప్రతి తల్లిదండ్రులు కూడా తమ యొక్క పిల్లలు పెద్ద చదువులు చదివి ఉన్నత మైన స్థానంలో ఉండి మంచి ఉద్యోగం సంపాదించుకోవాలని కోరుకుంటున్న ప్రతి తల్లి కలలను జగనన్న నెరవేరుస్తున్నారన్నారు. తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ స్కూల్లో చేర్పించి మంచి బంగారు భవిష్యత్తును ఇస్తారని కోరు కుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ కోమిటి శ్రీనివాస్, ప్రగడ వేణు బాబు, బొడ్డ గోవిందా, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, స్కూలు ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు చిత్రాడ వెంకటరమణ, ఎన్నేటి రమణ, బోండా గోవిందరాజులు, ప్రగడ శ్రీనివాస్, పిన్నింటి సంతోష్, ఎల్ఐసి నాయుడు, వడ్లపూడి ఈశ్వరరావు, ప్రగడ గోవిందరాజులు,కర్ణం లక్ష్మి, కాంద్రేగుల కనుక, కె పారి పిల్లి, వి సన్యాసిరావు, ఉపాధ్యాయులు, మున్నాజి, శ్రీనివాస్, లక్ష్మణ్, పేరెంట్స్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి జమ్మి చెరువు వాకర్స్ క్లబ్ రూ.20 వేలు తో స్కూల్ సామాగ్రి అందజేత



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : కేథరిన్ స్కూల్ లో 10 వ తరగతి చదువుతున్న మేడపాటి జెస్సీ క్రిష్టోలైట్ అనే విద్యార్థినికి భీమిలి జమ్మిచెరువు పార్క్ వద్ద బుధవారం జమ్మి చెరువు వాకర్స్ క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో ఇరవై వేల రూపాయలు తో స్కూల్ కు సంబంధించిన వస్తువులు అందజేశారు. ఆ అమ్మాయి తండ్రి ప్రైవేట్ కాలేజీలో లెక్చరర్ గా పనిచేసి రెండు సంవత్సరాలు క్రితం అనారోగ్యంతో మరణించారు. దాంతో తన కుటుంబ సభ్యులు ఆదరణ కూడా ఆ కుటుంబం నకు లేకపోవడంతో ఇబ్బంది పడుతోంది.

ఈ విషయం తెలుసుకున్న జమ్మిచెరువు వాకర్స్ క్లబ్ సభ్యులు తక్షణమే స్పందించి ఆమెకు రూ. 20 వేలు తో ఆమెకు అవసరమయ్యే స్కూల్ యూనిఫామ్, స్కూల్,కాలేజీ బ్యాగ్స్, స్టేషనరీ,సైకిల్ ఆమెకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జమ్మిచెరువు వాకర్స్ క్లబ్ సభ్యులు లాయర్,ఎన్ జనార్ధనరావు,స్టేట్ బ్యాంకు రిటైర్డ్ లక్ష్మీ నారాయణ,మున్సిపల్ రిటైర్డ్ శంకర్ కుమార్,రిటైర్డ్ హెడ్ మాస్టర్ దత్తి ఈశ్వర్రావు,తగరపువలస మెడికల్ షాప్ యజమాని కట్టమూరి కృష్ణారావు,ఎమ్డీఓ ఆఫీస్ రిటైర్డ్ వెంక టేశ్వరరావు ముమ్మిడిశెట్టి సునీల్, బొండా కిరణ్, నల్లి అప్పలనాయుడు, నిర్వాహకులు సంకురుభుక్త జోగారావు, అదపాక హేమంత్ శేఖర్ సహాయ సహకారాలు అందజేయడమే కాకుండా ఆ అమ్మాయి చదువు నిమిత్తం అంచెలంచెలుగా సభ్యులందరం సహాయ సహకారాన్ని అందిస్తామని తెలిపారు.

# 50 మంది పేదలకు అన్నదానం

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : తగరపువలసలో ఉన్న శ్రీరామ్ బుక్స్ షాప్ యజమాని అమ్మ మొతిక పార్వతి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు బుధవారం విఎస్ ఆర్ కలెక్షన్ దగ్గర ఉన్న బిఎన్ డబ్ల్యు ఫుడ్ బ్యాంకు వద్ద 50 మంది పేదలకు అన్నదానం చేశారు అంతేకాకుండా చేట్ల పరుశు రామిరెడ్డి 2 వ వర్ధంతి సందర్భంగా ఆయన భార్య లక్ష్మి ఆదర్శ వృద్ధాశ్రమంలో భోజనం ఏర్పాటు చేసారు. వారికి వెంపాడ వెల్ఫేర్ సొసైటీ %డ%బిఎన్ డబ్ల్యు తరుపున వెంపాడ శ్రీనివాస్ రెడ్డి ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శుభకార్యాలు లో భోజనం వృధా చెయకండి. ఆ మిగులు భోజనం ఇంకొకరి ఆకలి తీర్చుతుందనీ తెలిపారు.

# విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలను దోచుకుంటున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం - మాజీ ఎమ్మెల్యే పల్లా



గాజువాక (విజయభాను న్యూస్) : విద్యుత్ ఛార్జీలు పెంచి అడ్డదారిలో ప్రజలనుండి 56,000 కోట్ల రూపాయలు దోచుకుంటున్నా. వైకాపా ప్రభుత్వ తీరును వార్డు స్థాయిలో ఎండగట్టాలని గాజువాక నియోజకవర్గం మాజీ సభ్యులు పల్లా శ్రీనివాస రావు కార్యకర్తల కోరారు. బుధవారం గాజువాక నియోజవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం 69.71.72.వార్డుల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడు మేనిఫెస్టో చూసిన వైసీపీ నాయకులకు మైండ్ బ్లాక్ అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ టిడిపి సమన్యకర్త ప్రసాదుల శ్రీనివాస్,69వ అధ్యక్షులు అలమండ రాజు,ఇన్చార్జ్ అక్కిరెడ్డి శ్రీనివాసరావు, 71 వ వార్డు అధ్యక్షులు పప్పు శంకర్రావు ఇన్చార్జి బొడ్డు రమేష్, 72 వార్డు అధ్యక్షులు వడ్లమని పూర్ణచంద్రరావు, ఇన్చార్జ్ అక్కిన లక్ష్మణరావు, జిల్లా పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిన విజయకుమార్, టిడిపి సీనియర్ నాయకులు సాలపు రామారావు రాష్ట్ర మహిళా నాయకురాలు మల్లెపూలు నిర్మల కుమారి, కొరికిన చందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోదకొండమ్మ అమ్మవారి ఒక్క రోజు ఉత్సవ వేడుకలు




అరకులోయ, విజయభాను న్యూస్ : మన్యం వాసుల ఇలవేల్పు మోదకొండమ్మ అమ్మ వారి ఒక్కరోజు ఉత్సవ వేడుకలు హుకుంపేట మండ లంలోని బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఇందులో భాగంగా పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు అమ్మవారి ఘటాలను పాదాలను మంగళ వాయిద్యాలతో పలు వీధుల్లో ఊరేగిస్తూ ఆలయం వరకు మోసుకెళ్లారు.అనంతరం అమ్మవారి భక్తురాలు విజయ మోదమంబ మీడియాతో మాట్లాడుతూ గతంలో భారీ క్యాన్సర్ వ్యాధితో బాధపడేదాననని అమ్మవారు తనను క్యాన్సర్ వ్యాధి నుంచి బ్రతికించి నందుకు ప్రతి ఏటా సొంతంగా అమ్మవారు ఉత్సవాలు నిర్వహించి అమ్మవారికి తాను మొక్కుకున్న మొక్కులు చెల్లిస్తున్నానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రౌతులపూడి ఎంపీపీ రాజ్యలక్ష్మిపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## విలేకరుల సమావేశంలో ఎంపీపీల సంఘం ఎస్టి విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు శెట్టి నీలవేణి



అనంతగిరి విజయభాను న్యూస్ : కాకినాడ జిల్లా రౌతులపూడి ఎంపీపీ శ్రీమతి రాజ్యలక్ష్మిపై దాడికి పాల్పడ్డ వారిని పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎంపీపీల సంఘం ఎస్ టి విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు అనంతగిరి ఎంపీపీ శ్రీమతి లిశెట్టి నీలవేణిలి డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరు మండల పరిషత్ కార్యాలయంలో జిల్లాలోని పలువురు ఎంపీపీ లతో కలిసి బుధవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన మహిళ అయినటువంటి రాజ్యలక్ష్మి పై దాడికి పాల్పడడం దారుణమని పేర్కొన్నారు. మండల ప్రథమ పౌరురాలుగా ఉన్న ఆమెపై దాడికి పాల్పడి అవమానించడం ఏంటని ప్రశ్నించారు. గిరిజన మహిళ కావడంతోనే చులకన భావనతో దాడి జరిగిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ లివైయస్ జగన్మోహన్ రెడ్డిలి మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ పంచాయతీ నుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ పదవులలో అవకాశం ఇవ్వగా ఆయన నిర్ణయాన్ని సైతం అపహాస్యం చేస్తూ కొంత మంది వ్యక్తులు ఉద్దేశ్య పూర్వకంగా ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారుదాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా కేసు నమోదు చేసేంతవరకు ఎంపీపీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లిమేకల హనుమంతరావు నేతృత్వంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపీపీ రత్నకుమారి మాట్లాడుతూ గిరిజన మహిళలను చులకన భావనతో చూస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. చింతపల్లి ఎంపీపీ లిఅనూష దేవిలి మాట్లాడుతూ ఎంపీపీల సంఘ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జికె వీధి ఎంపీపీ లిబోయిన కుమారిలి వైఎస్ఆర్సిపి నాయకులు వినోద్ ,వెంకటరావు, లోవరాజు రమణ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి

## మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

అరకులోయ (విజయభాను న్యూస్) : మండలం లోని కొత్తబలుగుడా. పంచాయతీ. స్వర్ణయిగూడా గ్రామంలో సోమవారం కురిసిన భారీ వర్షానికి భారీ వృక్షం కూలి పడిన ఘటనలో క్షతగాత్రుల్ని బాధితులని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ బుధవారం స్వర్ణయిగూడా గ్రామంలో చేరుకుని పాంగి నగేష్, పాంగి మొత్తి,పాంగి ముని,పాంగి ఆనంద్ చెందిన గృహ సముదాయాలపై వృక్షం పడి తీవ్ర నష్టాన్ని కలిగించింన కుటుంబ లకు పరామర్శించటం జరిగింది చెట్టు పడిన ఘటనలో తీవ్ర గాయాల పాలైన పాంగి హేమ నుపరామర్శించిన తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్షతగాత్రులను పరిస్థితిని అడిగి తెలుసుకొని వారికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ సందర్బంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ భారీ వృక్షం పడి మూడు రోజులు గడుస్తున్న కనీసం ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు పట్టించుకోలేదని కనీసం ఇల్లుపై పడిన చెట్టును కూడా ఇప్పటికి తొలగించకపోవడం చాలా దారుణమని కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం ఆదు కోవాలని సంఘటన జరిగి ఇన్ని రోజులు గడుస్తున్న కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదని గాయపడిన పాంగి హేమకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని తక్షణమే బాధితులకు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాబురావు మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మాన్నా స్టేట్ తెలుగు యువత కార్యదర్శి సాయిరాం లీగల్ సెల్ అధ్యక్షుడు రత్నా రాజు మాజీ సర్పంచ్ పూర్ణ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రమేష్ టీడీపీ నాయకులు అప్పలరాజు నగేష్ సౌజన్య విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుడ్ని దర్శించుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్



అన్నవరం, (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాన్ వారాహి యాత్ర ప్రారంభ సందర్భంగా మంగళవారం రాత్రి 9.30 ని.లకు సత్యగిరి కొండపైన గల రామరాజు గెస్ట్ హౌస్ కు చేరుకున్న ఆయనకు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి రమేష్ బాబు,పిఆర్వో దామెర.కృష్ణారావు,పిఆర్వో విభాగం అధికారి పోల్నాటి.లక్ష్మీనారాయణ స్వాగతం పలికారు.రాత్రి అక్కడే బస చేసిన పవన్ కళ్యాణ్ ఉదయం 10గంటలకు సత్యదేవుడ్ని దర్శించుకున్నారు.ఆయనకు ఆలయ అదికారులు పుర్ణ , స్వాగతం పలికారు.సత్యదేవుని దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేయగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి రమేష్ బాబు,పిఆర్వో దామెర.కృష్ణారావు,పిఆర్వో విభాగం అధికారి పోల్నాటి.లక్ష్మీనారాయణ శ్రీ స్వామివారి ప్రసాదమును,శ్రీ స్వామివారి చిత్ర పటమును అందజేశారు.

అనంతరం జనసేనాని పవన్ కళ్యాన్ సత్యగిరి కొండపై గల గెస్ట్ హౌస్ కు చేరు కున్నారు.అనంతరం అక్కడ నుండి సాయంత్రం 5.30ని.లకు అశేషమైన భారీ జనాల మధ్య జనసేనాని పవన్ కళ్యాణ్ కత్తిపూడి లో జరిగే భారీ బహిరంగ సభకు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో జనసేనాని పవన్ కళ్యాణ్ వెంట నాదెండ్ల.మనోహర్,అధిక సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# కాకినాడకు చెడ్డ పేరు తీసుకురావద్దు

## - ఆరోపణలు నిజమైతే రాజకీయాలకు దూరం

## - మాజీ ఎమ్మెల్యే వనమాడికి ఎమ్మెల్యే ద్వారంపూడి సవాల్




కాకినాడ (విజయభాను న్యూస్) : కాకినాడ డంపింగ్ యార్డ్ నుండి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఎగుమతి అవుతుందని దీనంతటికి వెనుక తాను ఉన్నానంటూ కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు )చేసిన ఆరోపణలో నిజం లేదని ఇలా తప్పుడు ఆరోపణలు చేసి కాకినాడ నగరానికి చెడ్డ పేరు తీసుకురావద్దని తాను ఈ మత్తు పదార్థాల ఎగుమతిలో తన ప్రమేయం ఉందని నిరూపిస్తే రాజకీయాల నుంచి దూరమవుతానంటూ కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే వనమాడి డంపింగ్ యార్డ్ ద్వారా గంజాయి, కొకైన్ ఇతర మత్తు పదార్థాలు ఎగుమతి అవుతున్నాయంటూ ఆరోపణలు చేసిన నేపథ్యంలో ద్వారంపూడి స్పందించారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో బుధవారం విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి స్పందించారు. గతంలో కొండబాబు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పోలీసు, రెవెన్యూ శాఖలో అవినీతి అధికంగా పెరిగిపోయిందని అప్పుడే డ్రగ్స్, గంజాయి, భూ అక్రమాలు జరిగిపోయాయని వాటిని తమ హయాంలో సరిచేస్తున్నామన్నారు. ఎక్కడో గుజరాత్లో సుధాకర్ అనే వ్యక్తి డ్రగ్స్తో దొరికాడని దాన్ని కాకినాడ నుంచి డ్రగ్స్ సరఫరా అవుతున్నాయని అంటూ ముడిపెట్టడం దీని వెనక తాను ఉన్నానని చెప్పడం కొండబాబు ఆరోపణలలో అర్థం లేదన్నారు.

అక్రమాల సొమ్ముకు అలవాటు పడిన కొండబాబు తనపై లేనిపోని నిరాధార ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. డ్రగ్స్, గంజాయి అమ్మకందారులను అరెస్టు చేయించి నగరంలో మత్తు పదార్థాలనుండి యువత దూరం చేసేందుకు తను ప్రయత్నం చేస్తున్నానన్నారు. కాకినాడలో గంజాయి సర్ఫ్రైజెస్ ఆరుగురిని మంగళవారం రాత్రి పోలీస్ అరెస్ట్ చేసి రండి వారిలో ఇద్దరు టిడిపి పార్టీతో సంబంధం ఉన్నవాళ్లు ఉన్నారన్నారు. అంతమాత్రాన కొండబాబు అనుచరులంటూ నిరాధారమైన ఆరోపణలు చేయనన్నారు. కాకినాడ నగరంలో ఈ ఆగస్టు నెల ఆఖరికి ముత్తా గోపాలకృష్ణ ఫ్లైఓవర్( కొండయ్య పాలెం (బ్రిడ్జి) పూర్తి చేస్తానని చెప్పారు.

వచ్చే ఏడాదికి కాకినాడ నగరంలో వాసులకు నీటి కొరత ఉండదని దానికి అనుగుణంగానే ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. కాకినాడ ఆర్టీవో బివి రమణ భూ అక్రమాలకు పాల్పడ్డారని అందువల్లనే ఆయన్ని బదిలీ చేయాలని ముఖ్యమంత్రికి చెప్పడంతో బదిలీ చేశారని చెప్పారు. పోలీస్, రెవెన్యూ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని అవినీతికి పాల్పడకుండా వారు పనిచేసి ప్రజా మన్ననలను పొంది ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ద్వారంపూడి ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కవుడ చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, నాయకులు మీసాల దుర్గాప్రసాద్, చవ్వాకుల రాంబాబు, పసుపులేటి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ



ములగాడ (విజయభాను న్యూస్) : పారిశ్రామిక ప్రాంతం 62వ వార్డు (త్రినాధపురం) దుర్గానగర్ జీవీఎంసీ ప్రైమరీ స్కూల్ లో. దుర్గా గణేష్ ఫ్రెండ్స్ హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, వ్యవస్థాపక అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ఆర్థిక సహాయంతో బుధవారం సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ జరిగింది. స్కూల్ పిల్లలు స్థానిక పెద్దలు మురళి, నాగరాజు, రవి, కుమార్ సత్యనారాయణ (సాయిరాం), నరసింహారావు, గంగాధర్, బైరాగి,రమణ,రెడ్డి, యూత్ సభ్యులు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# పివిఎస్ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదాతల దినోత్సవ వేడుకలు




గాజువాక (విజయభాను న్యూస్ ): ప్రపంచ రక్తదాతల దినోత్సవ వేడుకలను పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. పివిఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బృహత్తర కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు పివి సురేష్ ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పివి సురేష్ మాట్లాడుతూ తమ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలలో రక్తదానశిభిరాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని అన్నారు. తాము విజయ వంతంగా నిర్వహించిన ప్రతీ రక్తదాన శిబిరం లోనూ స్వచ్చందంగా పాల్గొనే రక్తదాతలతో పాటు, రక్తదానంపై అవగాహన కల్పించి అనేకమందిని రక్తదానం వైపుగా మల్లించిన చైతన్యకర్తల పాత్ర అనిర్వచనీయమని అన్నారు. కార్యక్రమంలో భాగంగా నిత్యం తమ రక్తాన్ని దానమిస్తూ అనేకమందికి పునఃజన్మను ప్రసాదిస్తున్న పలువురు రక్తదాతలను, రక్తదాన చైతన్యకర్తలను ఘనంగా సత్కరించారు.

# నాటక రంగంతో సమాజానికి మేలు





కాకినాడ (విజయభాను న్యూస్) : సమాజంలో అనేక రుగ్మతలు ఉన్నాయని వాటిని నాటకాలు ద్వారా చూపించి సమాజానికి ఎంతో మేలు చేస్తున్నాయని పలువురు వ్యాఖ్యానించారు బుధవారం కాకినాడ యంగ్మెన్స్ హ్యాపీ క్లబ్లో కాకినాడ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రథమ జాతీయ స్థాయి నాటికల పోటీలు మూడో రోజు బుధవారం ప్రారంభమయ్యాయి. క్లబ్ లో ఎం ప్రసాద మూర్తి కళా ప్రాంగణంలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాటక సమాచార అధ్యక్షులు బుద్దాల వెంకట రామారావు హాజరై ప్రసాద్ మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి సతీష్, సి స్టాలిన్, కె కృష్ణారావు, పి వి రావు, ప్రభుదాస్, మార్నింగ్ జానకిరామ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుంటూరు అభినయ ఆర్ట్స్ వారి అతీతం అనే నాటకం ప్రదర్శన చేయగా దీనికి రమా చంద్రమౌళి మూల కథను శిష్లా చంద్రశేఖర్ నాటికీకరణను ఎన్ రవీందర్ రెడ్డి దర్శకత్వం వహించారు.

అనంతరం దర్శకుడు ఎం రవీందర్ రెడ్డిని సత్కరించారు. నాటకంలో దేవుడు మనుషులను సృష్టించాడు మనిషి బానిసను సృష్టించాడనే కథాంశంతో ప్రపంచీకరణ నేపథ్యంలో సాగుతోందని అలాగే సామాన్య, మధ్యతరగతి ప్రజలు ప్రపంచీకరణ వల్ల ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారో వాటిని దర్శకులు రవీంద్ర రెడ్డి చూపించారు.

అనంతరం రెండో ప్రదర్శనగా బోరువంక వారి శార్వాని గ్రామీణ గిరిజన సాంస్కృత సేవా సంఘం ఆధ్వర్యంలో కొత్త పరిమళం అనే నాటకాన్ని ప్రదర్శించగా దీనికి కే శ్రీనివాసరావు మూల కథను కేకేఎల్ స్వామి నాటికీకరణను బిఎంఎస్ పట్నాయక్ దర్శకత్వం వహించారు.

# అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయం

మద్యంపై ఏటా రూ.25వేల కోట్ల ఆదాయం పొందుతోందని విమర్శించారు. సీపీఎస్ రద్దు చేస్తామని గొప్పగా చెప్పారు.. కానీ, చేతల్లో చూపించలేదని ధ్వజమెత్తారు. అమరావతిలో రైతుల ఆత్మహత్యలకు వైకాపా ప్రభుత్వమే కారణమన్న పవన్.. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు అమరావతి రాజధానిని ఎందుకు వ్యతిరేకించలేదని ప్రశ్నించారు. రాజధానిపై కుల ముద్ర వేయటం దారుణమన్నారు.

నా బిడ్డల కోసం పెట్టిన నిధితో పార్టీ ఆఫీసు కట్టా..

“పార్టీని పదేళ్లు నడపడం సాధారణ విషయం కాదు. రూ.10వేల కోట్లు ఉన్నా పార్టీని నడపడం సాధ్యం కాదు. ప్రజలు గుండెల్లో పెట్టుకుంటేనే పార్టీని నడపగలం. భావజాలం అర్థం చేసుకునే వ్యక్తులుంటేనే పార్టీని నడపగలం. పార్టీ నడిపేందుకే నేను సినిమాలు చేస్తున్నా. నాపై కక్షతో నా సినిమాలు అడ్డుకున్నారు. సినిమా టికెట్ల మీద కూడా దిగజారిపోయే వ్యక్తి ఈ సీఎం. నా బిడ్డల కోసం పెట్టిన నిధితో పార్టీ ఆఫీసు కట్టా. నా బిడ్డల బదులు మీరందూ నా బిడ్డలనుకున్నా. ఒక వ్యక్తి బలిదానం ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. నేతలు పొట్టి శ్రీరాములు పేరుతో సభ పెట్టి వదిలేస్తున్నారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని జనసేన గుండెల్లో పెట్టుకుంటుంది.

అసెంబ్లీలో అడుగుపెట్టడం మాత్రం ఖాయం..

అధికార వైకాపాకు అన్ని పార్టీలు భయపడుతుంటే ఒక్క జనసేన పార్టీ మాత్రమే చెప్పు చూపించి మక్కెలిరొగ్గడతామని హెచ్చరించింది. 151 మంది ఎమ్మెల్యేలు ఉన్న వైకాపా.. ఒక్క సీటు లేని జనసేనను టార్గెట్ చేసిందంటే వారికి మనమంటే ఎంత భయం ఉందో అర్థం చేసుకోవచ్చు. భవిష్యత్లో వైకాపాను ఎదుర్కొనేది జనసేన మాత్రమే. అక్రమంగా రూ.వేల కోట్లు కూడబెట్టిన వారితోనే నా గొడవ. సీఎం అవినీతిని అడిగే వ్యక్తులు ఎవరున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం చాలా అవసరం. తప్పు చేస్తే శిక్ష అనుభవించడానికి సిద్ధంగా ఉంటా. రాజకీయాల్లో అక్రమంగా సంపాదించిన వ్యక్తులతోనే నా పోరాటం. నన్ను పాలించేవారు నా కంటే నిజాయితీపరుడై ఉండాలనే నా కోరిక. విడిగా రా అంటున్నారు.. విడిగా వస్తానో.. ఉమ్మడిగా వస్తానో ఇంకా నిర్ణయించుకోలేదు. ఈసారి అసెంబ్లీలో అడుగుపెట్టడం మాత్రం ఖాయం. ముఖ్యమంత్రి పదవి ఇస్తే సంతోషంగా స్వీకరిస్తా. నన్ను విమర్శించే నాయకులందరి వ్యక్తిగత విషయాలు తెలుసు. కానీ, సంస్కారంతో నేను బయటపెట్టడంలేదు” అని పవన్ కళ్యాణ్ అన్నారు.

# మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలి


### ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పిలుపులి



విజయవాడ(విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంధకారం నెలకొందని, విద్యుత్ చార్జీలతో,కరెంటు కోతలతో రాష్ట్ర ప్రజలు తీవ్రంగా బాధపడుతున్నారని ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్ర రత్నభవన్ లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధమవుతుందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వైఎస్ఆర్ ఉచిత విద్యుత్ ఇస్తే, తనయుడని విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నాడని ఆయన ఆరోపించారు. అమెరికాలో రాహుల్ గాంధీ పర్యటన విజయవంతమైందని అడుగడుగునా ప్రవాస భారతీయులు ఉత్సాహంతో రాహుల్ గాంధీతో కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నారని ఆయన తెలిపారు. చంద్రబాబు హాయంలో విద్యుత్ చార్జీలపై ఉద్యమించారు. ప్రస్తుతం మనం మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం అవ్వాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.విద్యుత్ చార్జీలపై ప్రజా సంఘాలు అన్ని పార్టీలతో కలిసి సమావేశం ఏర్పాటు చేయబోతున్నట్లు రుద్రరాజు ప్రకటించారు. జగన్ నాలుగేళ్లు, మోదీ తొమ్మిదేళ్ల పాలనలో మన రాష్ట్రానికి జరిగింది శూన్యమని అన్నారు. కడప స్టీల్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేయలేకపో తుందన్నారు. పోలవరం, రైల్వే జోన్, విశాఖ స్టీల్ ప్లాంట్ పై అమిత్ షా ఎందుకు నోరు మెదపటం లేదని అమిత్ షా ని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో బిజెపికి 20 సీట్లు వస్తాయనడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు.ఈ విలేకరుల సమావేశంలో అధ్యక్షులతోపాటు కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, సిటీ అధ్యక్షులు నరహర శెట్టి నరసింహారావు, వి గురునాథం, కొలనుకొండ శివాజీ, బొర్రా కిరణ్ కుమార్, మీసాల రాజేశ్వరరావు, లీగల్ సెల్ వైస్ చైర్మన్ డాక్టర్ జంధ్యాల శాస్త్రి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక, ఆరోగ్య రంగాల్లో అగ్రస్థానంలో ఏపీ

## - తెలుగు రాష్ట్రం ప్రగతిని ధ్రువీకరిస్తున్న తాజా సర్వేలు
## - ఎంపి(రాజ్యసభ) విజయసాయిరెడ్డి



అమరావతి (విజయభాను న్యూస్): భారత ఆర్థిక వ్యవస్థను ముందుకు దూకిస్తున్నది దక్షిణాది రాష్ట్రాలేనని నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ శుక్రవారం ఓ కార్యక్రమంలో చెప్పడం పాత వాస్తవాన్ని మరోసారి ధ్రువీకరించినట్టయిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఈ అంశానికి సంబంధించి బుధవారం రాసిన ఓ వ్యాసంలో పలు విషయాలు వెల్లడించారు. 'ఇండియాలో 7 నుంచి 10 శాతం వృద్ధి సాధించాలంటే దక్షిణాది రాష్ట్రాలు ఇంకా మెరుగైన ప్రగతి సాధించాలని అన్నారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థను శరవేగంతో పరిగెత్తిస్తున్నాయి. ప్రధానంగా పది పన్నెండు రాష్ట్రాలు 10% వృద్ధి రేటుతో ముందుకు పోవాలి. ఇతర రాష్ట్రాలూ వాటితో పాటు ప్రగతిపథంలో పయనిస్తే భారత ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగుతుంది,' అని అమితాబ్ కాంత్ చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఇంకా ఇతర దక్షిణాది రాష్ట్రాలకున్న ప్రాధాన్యాన్ని చెప్పకనే చెబుతున్నాయని అన్నారు. కొత్త పరిశ్రమలు స్థాపన సహా అన్ని రకాల వ్యాపార, వాణిజ్య రంగాలకు దక్షిణాదిన ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా అనువైన రాష్ట్రమని అనేక సర్వేలు ఇటీవల వెల్లడించాయని అన్నారు. కొత్త పెట్టుబడులకు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, వ్యాపారాలకు ఏపీ అత్యంత ప్రయోజనకరమైన రాష్ట్రమని కూడా ఈ అధ్యయనాలు వివరిస్తున్నాయి. ఈ పెద్ద తెలుగు రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న రాజకీయ, వ్యాపార సుస్థిరత నూతన పెట్టుబడులను ఆకర్షిస్తున్నదని కూడా వార్తలొస్తున్నాయని అన్నారు.

**ఆరోగ్యరంగంలోనూ ఆంధ్రప్రదేశ్ ముందంజ.....**

ప్రజారోగ్యంతో పాటు ప్రజల సర్వోతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి నేతృత్వంలోని వైఎస్సార్సీపీ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ఆంధ్రుల సామాజిక ప్రగతికి పెద్ద పీటవేస్తోందని విజయసాయిరెడ్డి తెలిపారు

. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ మొదలు అనేక ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాల వల్ల ఆర్థికశక్తి లేని పేద ప్రజలు సైతం ఏపీలో మెరుగైన వైద్యం చేయించుకోగలుగుతున్నారనిగుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల వల్ల లభించే కొనుగోలు శక్తితో పోషకాహారం తీసుకునే స్థితిలో ఉన్నారు. సకాలంలో చికిత్స ద్వారా రాష్ట్ర ఆర్థిక ప్రగతికి జనం దోహదం చేస్తున్నారని అన్నారు. జననేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారు 2004%--%2009 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజారోగ్య పరిరక్షణకు తీసుకున్న అనేక చర్యలు, ప్రవేశపెట్టిన అనేక చికిత్సా కార్యక్రమాల ఫలితంగా నేడు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆరోగ్యం విషయంలో దేశంలో మెరుగైన స్థితిలో ఉన్నారని గుర్తుచేశారు. పేద ప్రజలకు ఏపీ ప్రభుత్వం అందజేస్తున్న ఆహార ధాన్యాలు, ఇతర పోషక పదర్థాల వల్ల వారు ఆరోగ్యకర జీవనం గడుపుతున్నారు. దేశంలో మధుమేహంతో ఇబ్బందిపడుతున్న ప్రజలకు సంబంధించి వచ్చిన తాజా నివేదికలోని అంశాలు ఈ విషయం రుజువుచేస్తున్నాయని అన్నారు. భారతదేశంలో అసాంక్రమిక వ్యాధులకు సంబంధించి ఐసీఎంఆర్ రూపొందించిన తాజా నివేదికను విడుదల చేశారు.

దేశ ప్రజల ఆరోగ్య స్థితిగతులు వివరించే ఈ నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మధుమేహుల సంఖ్య ఇతర రాష్ట్రాలతో పోల్చితే బాగా తక్కువ. డయాబెటిస్ విషయంలో దేశంలోని మొత్తం 28 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల జాబితాలో ఆంధ్రా 19వ స్థానంలో ఉంది. అంటే 18 రాష్ట్రాల కన్నా ఏపీలో మధుమేహుల సంఖ్య తక్కువ. అలాగే తెలంగాణ ఈ జాబితాలో 17వ స్థానంలో ఉంది. అనేక అననుకూల పరిస్థితులను అధిగమించి గత 4 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, ఆరోగ్య రంగాల్లో మిగిలిన అనేక రాష్ట్రాలతో పోల్చితే చాలా మెరుగైన స్థితిలో ఉందని తాజా వార్తలు, అధ్యయనాలు సూచిస్తున్నాయని విజయసాయిరెడ్డి అన్నారు.

# పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు టీటీడీ నిధులు

- రాష్ట్రాలు వేరైనా తెలుగు వారంతా కలిసి ఉండి శ్రీవారి ఆశీస్సులు పొందాలి
- సిరిసిల్ల,ఎల్లారెడ్డి పేట పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు భూమి పూజ చేసిన టీటీడీ చైర్మన్, మంత్రి కేటీఆర్



తెలంగాణ/సిరిసిల్ల (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశలతో టీటీడీ దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున హిందూ ధర్మ ప్రచారం నిర్వహిస్తోందని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్లలో రూ 2 కోట్లతో పురాతన శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయానికి, ఎల్లారెడ్డి పేటలో రూ 2 కోట్లతో పురాతన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులకు మంత్రి కె టి ఆర్ తో కలసి బుధవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్ట్ కింద అనేక పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు టీటీడీ నిధులు మంజూరు చేసిందన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, పుదుచ్చేరి ప్రాంతాల్లో 2500కు పైగా ఆలయాలు, భజన మందిరాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో రెండు తెలుగు రాష్ట్రాలు సుఖ శాంతులతో వెలుగొందాలని ఆయన కోరారు. టీ మంత్రి కె టి ఆర్ మాట్లాడుతూ రాష్ట్రాలుగా విడిపోయినా తెలుగువారంతా కలసి ఉండి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అభివృద్ధి



సాధించాలని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కోరిన వెంటనే ఆలయాల జీర్ణోద్ధరణకు నిధులు మంజూరు చేయించిన ఎపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అరుణ, తెలంగాణ రాష్ట్ర సహకార బ్యాంక్ చైర్మన్ రవీంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.



# న్యూ హెూప్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## - మిస్ అండ్ మిసెస్ ఉత్తరాంధ్ర - 2023 ఫైనల్స్ సక్సెస్ మీట్
## - సంక్షేమ కార్యక్రమాల వల్లే మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతోంది
## - వైకాపా రీజినల్ మహిళా కన్వీనర్ పీలా వెంకటలక్ష్మి




ద్వారకా నగర్ (విజయభాను న్యూస్):

న్యూ హెూప్ ఫౌండేషన్ ద్వారా డాక్టర్ మంచ నాగ మల్లేశ్వరి నిరంతరం సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు చేనేత కార్మికులకు చేయూతనివ్వాలన్న ఆలోచన అభినందనీయమని ఉత్తరాంధ్ర మహిళా కన్వీనర్ పీలా వెంకట లక్ష్మీ కొనియాడారు. న్యూ హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిస్ అండ్ మిసెస్ ఉత్తరాంధ్ర - 2023 ఫైనల్స్ విజయవంతమైన నేపథ్యంలో ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో సక్సెస్ మీట్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీలా వెంకట లక్ష్మీ మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమం నిర్వహించడం వల్ల మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఫైనల్స్ విజేతలైన మిసెస్ ఉత్తరాంధ్ర - 2023 సరళ , మిస్ ఉత్తరాంధ్ర - 2023 శ్రీయ లను అభినందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నాగమల్లేశ్వరి మాట్లాడుతూ చేనేత కార్మికులకు తమ వంతు సహాయం అందించాలన్న సంకల్పంతో భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా నిర్వహించిన మిస్ అండ్ మిసెస్ ఉత్తరాంధ్ర - 2023 పోటీలు విజయవంత మవడంలో ఎంతోమంది కృషి ఉందన్నారు. 60 రోజుల పాటు తమ ప్రయాణంలో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.




# శతకోటి దండాలు సినిమా ప్రారంభం



చీపురపల్లి(విజయభాను న్యూస్): ఆంధ్రప్రదేశ్ తూర్పుకాపు సంక్షేమ సంఘం విజయనగరం జిల్లా గౌరవాధ్యక్షులు మరియు సినిమా ప్రొడ్యూషేర్ విసినిగిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం చీపురపల్లి పట్టణంలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో శతకోటి దండాలు అనే నూతన తెలుగు సినిమా షూటింగ్ ను కెమెరా ఆన్ చేసి ప్రారంభించిన ఆలిండియా తూర్పుకాపు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్. ఈ సినిమా హీరోగా శఖలక శంకర్, నూతన హీరోయిన్ వనిత, జబర్దస్త్ యాక్టర్ అప్పారావు తదితరులు ఉన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత కద్దాల శ్యామసుందరావు, అయితక్స్ జాతీయ కార్యదర్శి మామిడి విష్ణు, యువజనవిబాగ రాష్ట్ర సహధ్యక్షులు శేపాన శ్రీనుబాబు, చీపురపల్లి సంఘ ఉపాధ్యక్షులు మీసాల చంద్రశేఖర్ , సూరినాయుడు, శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి అభోతుల రాముచాయుడు, తదితరనేతలు అధిక సంఖ్యలో హాజరైనారు.

# అరకు వేలి కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు ఉంది

## హైదరాబాద్ రాయదుర్గ మెట్రో స్టేషన్ వద్ద జీసీసీ కాఫీ షాప్ ప్రారంభం

## మహానగరాలలోని ప్రధాన కూడలిలో జిసిసి కాఫీ షాప్ లను ఏర్పాటు చేస్తాం

## ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ జీసీసీ చైర్ పర్సన్ శోభ స్వాతి రాణి, జీసీసీ ఎండీ సురేష్ కుమాం



హైదరాబాద్/విశాఖపట్నం(విజయభాను న్యూస్) :

హైదరాబాదులోని హైటెక్ సిటీకి కూతవేటు దూరంలో సాఫ్ట్వేర్ హబ్ గా వున్న రాయదుర్గ్ మెట్రో స్టేషన్ వద్ద ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన జిసిసి ఉత్పత్తి 'అరకు వ్యాలీ కాఫీ' అవుట్ లెట్ ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిసిసి చైర్పర్సన్ డాక్టర్ శోభ స్వాతిరాణి, ఏపీ గిరిజన కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిసిసి చైర్ పర్సన్ శోభ స్వాతిరాణి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో విశాఖపట్నం ఏజెన్సీ లో మాత్రమే గిరిజనులు కాఫీ ని పండిస్తున్నారు. ఈ గిరిజన ప్రాంత కాఫీకి అంతర్జాతీయముగా మంచి ప్రాచుర్యం లభించిందని అన్నారు. ఇటీవల గిరిజనులు పండిస్తున్న ఈ కాఫీకి ఆర్గానిక్ సర్టిఫికేట్ కూడా లభించింది. ఈ కాఫీని గిరిజన సహకార సంస్థ "అరకువేలీ కాఫీ" బ్రాండ్ తో విఫణిలో విక్రయము చేయుచున్నది. ఈ కాఫీ రుచిని ప్రజలకు అందజేయుట కొరకు మరియు ఈ కాఫీకి మరింత ప్రాచుర్యం తీసుకు వచ్చి తద్వారా కాఫీ పండిస్తున్న గిరిజన రైతులకు మరింత ఆర్థికాభివృద్ధి చేకూర్చే ఆలోచనతో "హట్ అంబికా" పేరుతో కాఫీ విక్రయశాలలు విశాఖపట్నంలో మరియు ఇతర ప్రధాన పట్టణములలో నెలకొల్పుట జరుగుచున్నది. ఈ క్రమములో హైదరాబాద్ మహా నగరములో ఇటువంటి "హట్ అరెబికా" (జి.సి.సి. అరకువేలీ కాఫీ) విక్రయశాలలను, ఇతర ప్రధాన కూడళ్లలో అతి త్వరలో నెలకొల్పుటకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నది. ఈ విక్రయశాలలో కాఫీ తో పాటుగా గిరిజన సహకార సంస్థ గిరిజనులనుండి సేకరించిన తేనె, పసుపు, చింతపండు, కుంకుడుకాయలు, సీకాకాయ, ఉసిరి, కొండచీపుర్లు మొదలగు అటవీ ఫలసాయములనుండి తయారుచేసిన ఉత్పత్తులను కూడా నగర ప్రజలకు అందుబాటులో తీసుకువస్తున్నది. నగర వాసులు ఈ గిరిజన ఉత్పత్తులను కొనుగోలు చేసి, గిరిజనుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు చేయవలసినదిగా కోరుకుంటున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బుల్లితెర ప్రముఖులు సెల్వ రాజ్ (మొగలిరేకులు ఫేమ్) కమెడియన్ రాంప్రసాద్ (జబర్దస్త్ టీం లీడర్) శ్రీనివాస్ రెడ్డి (మూవీ డైరెక్టర్, డమరుకం ఫేమ్) జెమినీ శ్రీనివాస్ (యాక్టర్- భార్యామణి, ఉల్లాసంగా ఉత్సాహంగా ఫేమ్ అండ్ స్పెషల్ ఆఫీసర్, టెంపుల్ టూరిజం) మరియు ఇతర జీసీసీ ఉద్యోగులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అతిథులు అరకు కాఫీ రుచి చూసి చాలా బాగుందన్నారు. చైర్ పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ అతిధులకు గిరిజన ప్రొడక్ట్స్ బహుమతిగా అందజేశారు.



# ఏపిఎడ్‌సెట్‌కు 82.17 శాతం హాజరు



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్)** :రాష్ట్ర వ్యాప్తంగా బిఈడి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపి ఎడ్‌సెట్ 2023 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షలకు 13672 మంది దరఖాస్తు చేయగా 11235 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు 82.17 శాతం హాజరు నమోదయింది. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా 36 నగరాలలో 77 పరీక్ష కేంద్రాలలో పరీక్ష ప్రశాంతగా ముగిసింది.

పరీక్ష పాస్‌వర్డ్‌ని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌లు విడుదల చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ ఆచార్య కె.రాజేంద్ర ప్రసాద్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ టాపర్ సిక్కోలు తెలుగుతేజం వరుణ్



పోలాకి (విజయభాను న్యూస్) : సిక్కోలు తెలుగు తేజం చిరంజీవి బోర వరుణ్ చక్రవర్తి దేశంలో ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్షలలో 720/720 స్కోర్ సాధించి దేశంలోనే ప్రథమ స్థానం సాధించుట గర్వకారణం. వారి తలుదండ్రులు బోర రాజేంద్ర నాయుడు, రాజ్యలక్ష్మి ఇరువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు కావడం విశేషం.వారిది శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం తోటాడ గ్రామం. చిరంజీవి అవిరళ కృషి తో ఒక్క జవాబు వదలకుండా నూటికి నూరు శాతం స్కోర్ సాధించుట అరుదైన ఘనత.. వరుణ్ చక్ర వర్తి విజయవాడ శ్రీ చైతన్య విద్యా సంస్థలలో చదివి దేశానికి గర్వ కారణం గా నిలిచినందుకు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అభినందనలు తెలుపుచున్నది. చరిత్రను తిరగ రాసిన వరుణ్ చక్రవర్తి కి తెలుగు ప్రజలు జేజేలు పలికారు.

# 16వ వార్డు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

## - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : 16వ వార్డు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని, ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె మూడవ జోన్, 16వ వార్డు పరిధిలోని కృష్ణా కాలేజీ ఏరియా, భాను నగర్, కేఆర్ఎం కాలనీ, హెచ్ బి కాలనీ తదితర ప్రాంతాలలో జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ, వార్డ్ కార్పొరేటర్ మొల్లి లక్ష్మీతో కలసి పర్యటించారు. ఈ సందర్భం గా నగర మేయర్ మాట్లాడుతూ వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వార్డులో ముఖ్యంగా రోడ్లపై భవన నిర్మాణ సామగ్రి వేస్తున్నారని వాటిని నిరోధించాలన్నారు. పారిశుధ్యం సరిగా నిర్వహించడం లేదని పారిశుధ్య నిర్వహణలో దృష్టి సారించాలన్నారు. భాను నగర్లో ఉన్న ఖాళీ ప్రాంతాన్ని శుభ్రం చేసి దాని చుట్టూ కంచి వేయాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు వార్డులో తక్కువగా ఉన్నారని, వీధిలైట్లు సరిగా వెలగడం లేదని, కుక్కలు అధికంగా ఉన్నాయని, భాను నగర్లో రహదారి పనులు చేపట్టాలని, భూగర్భ డ్రైనేజీ పొంగుతుందని, అబ్దుల్ కలాం పార్కును ఆధునికరించాలని, ఖాళీ ప్రాంతాలను పార్కులుగా అభివృద్ధి చేయాలని స్థానిక కార్పొరేటర్ మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ సభ్యులు తెలిపిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని, కొన్ని పనులకు అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, ఏఎంఓహెచ్ డాక్టర్ రాజేష్, జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జగన్నాథ స్వామి వారి ప్రచార రథం ను ప్రారంభించిన ఎమ్మెల్యే వాసుపల్లి



పూర్ణ మార్కెట్ (విజయభాను న్యూస్): విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిదిలో టౌన్ కొత్త రోడ్ నందు వేంచేసి ఉన్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవములు ఈ నెల 19వ తేది నుండి 30 తేది వరకు జరుగును. ఈ సందర్భంగా శ్రీ జగన్నాథ స్వామి వారి ప్రచార రథం స్థానిక దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా స్వామివారి ఆలయం వద్ద ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఆలయ కార్యనిర్వహణాధికారి రాజగోపాల్ రెడ్డి, ఆలయ అర్చకులు జగన్నాథచార్యులు ఆలయ సిబ్బంది మరియు వైసీపీ నాయకులు స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ మారోజు శ్రీనివాస్, కంటుముచ్చు సాగర్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# భానుప్రకాష్ కు గ్లామర్ గ్లోబల్ ఇంటర్నేషనల్ అవార్డు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అత్యంత ప్రతిష్టాత్మకమైన మిస్టర్ ఇండియా గ్లామర్ గ్లోబల్ ఇంటర్నేషనల్ ఆసియా 2023 అవార్డు నగరానికి చెందిన చిల్లా భానుప్రకాష్ రెడ్డికి లభించింది. ఈ మేరకు ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ అవార్డు స్వీకరించారు. ఈయన బాక్సింగ్ లో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలో మూడుసార్లు బంగారు పతకాలు సాధించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ కోచ్ గా పనిచేశారు.

ప్రస్తుతం కల్ఫెట్ ఫిట్నెస్ కంపెనీలో బాక్సింగ్ ఫిట్నెస్ ఇన్స్ట్రక్టర్గా (instructor) సేవలందిస్తున్నారు. భానుప్రకాష్ కు అవార్డు రావడం పట్ల నగరంలోని ప్రముఖులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# యోగా దినోత్సవానికి విశాఖ పౌరులు హాజరు కావాలి

## - ఈనెల 15 నుంచి పోర్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యోగ వారోత్సవాలు

విశాఖపట్నం (విజయభాను న్యూస్): 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర పోర్టులు నౌకా మరియు జలరవాణా మంత్రిత్వ శాఖ ఆదేశాలను అనుసరించి విశాఖపట్నం పోర్టు అధారిటీ పలు యోగా సంబంధింత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈనెల 15 నుంచి 21వ తేదీ వరకూ మంత్రిత్వ శాఖ సూచనలను అనుసరించి పలు కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగా 15-06-2023న పోర్టులో ఉన్న నౌకపైన విదేశీ సిబ్బందితో యోగా కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. 19-06-2023 న పోర్టులోని మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సీఐఎస్ ఎఫ్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులతో యోగాసనాల కార్యక్రమం నిర్వహించనుంది. 20-06-2023న పోర్టు మానవ వనరుల అభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో పోర్టు అధికారులు, ఉద్యోగులు, పోర్టు ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్వర్యంలోని స్కూల్ పిల్లలతో కలిసి యోగా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇక 21-06-2023న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అక్కయ్యపాలెం నెహ్రూ పాలెస్ లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పోర్టు స్టేడియంలో నిర్వహించే 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాలు పంచుకునేందుకు విశాఖపట్నంలోని పౌరులను పోర్టు సాదరంగా ఆహ్వానిస్తోంది. జున్ 21న ఉదయం 6 గంటల నుంచి యోగా దినోత్సవం ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రంలో పాల్గొన దలచిన నగరవాసులు అరగంట ముందుగా స్టేడియంకు చేరుకోవాలని పోర్టు యాజమాన్యం సూచించింది. యోగా కార్యక్రమంలో పాల్గొన దలచిన వారు తమ పేరును https://yoga.ayush.gov.in పోర్టల్ లో నమోదు చేసుకోవాలని పోర్టు యాజమాన్యం కోరింది.

# ఘనంగా ముగిసిన చంద్రంపాలెం గ్రామ దేవత ఉత్సవాలు



మధురవాడ (విజయభాను న్యూస్) : చంద్రంపాలెం గ్రామ దేవత చంద్రంపాలెం శ్రీ దుర్గాలమ్మ ఉత్సవాలు మే నెలలో ప్రారంభమై మంగళవారం అనుపు కార్యక్రమంతో ఘనంగా ముగిసినట్టు ఆలయ కమిటీ తెలిపారు. మంగళవారం తెల్లవారి ఝామునుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారని తెలిపారు.

పండగ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అమ్మవారి ఉత్సవాలకు సహకరించిన భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పీఎం పాలెం పోలీసులకు, జివియంసి అధికారులకు, భక్తులకు ఆలయ కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com